AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary




akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 24 | గురువారం 24, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు
# పంపించిన కేటీఆర్



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు.

వార్త 2లో

## నీ తాటాకు చప్పుళ్లకు
# భయపడే వాళ్లం కాదు

- నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా
- నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు
- కేటీఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం

లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు.



వార్త 2లో

# ఎమ్మెల్యేలను చేర్చుకోవడం పార్టీ అధిష్టానం నిర్ణయం : టీపీసీసీ చీఫ్

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జ రుగుతున్న పరిణామాలు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నా యని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ విధానాలకు ఫిరా యింపులు వ్యతిరేకమని తెలిపారు జీవన్ రెడ్డి. బీఆ ర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాల్సిం దేనని ఆయన డిమాండ్ చేశారు. ఫిరాయింపులు మంచిది కాదని హైకమాండ్‌కి చెప్పానని పిసిసి చీఫ్ హేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.



## ఉగ్రవాదంపై పోరుకు
# ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

వార్త 2లో



- ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు..
- పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు



ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు.



# నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం కేసు

అడ్వకేట్ ద్వారా రిప్లై దాఖలు చేసిన కొండా సురేఖ

2



# బిసి సమస్యల కోసం పార్లమెంట్ ముట్టడి

2

## మూసీ సుందరీకరణ కాదు..
# మురికిని నివారించండి

### పేదల ఇళ్లను కూల్చడం సరికాదు: ఈటెల

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మూసీ సుందరకీకరణ పేరుతో పేదలను తరిమి వేయవద్దని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పేదల ఇంటిని లాక్కోవడం సరికాదన్నారు. ముందు మూసీలో మురికి చేరకుండా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈటల చేసిన పోరాటం వల్లే మా ఇళ్లు ఇప్పటికీ ఉన్నాయి. అయినా, మాకు ఆందోళనగానే ఉంది. మీరే మమ్మల్ని కాపాడాలి. మూసీ సుందరీకరణ కంటే మా ఇళ్లే ముఖ్యం. సుందరీకరణ కంటే ముందు డ్రైనేజీ క్లీన్ చేయండి. సియోల్ వెళ్లిన బృందం చూపిస్తుంది కదా.. తెల్లటి నీళ్లు. ఇక్కడ కూడా అలా చేస్తే మేమే వెళ్లిపోతాం. మేం కట్టుకున్న మంచి ఇళ్లు వదిలి.. డబుల్‌బెడ్రూమ్ ఇళ్లకి ఎలా వెళ్లగలం? వీళ్లు పెట్టే టెన్షన్‌కి




ఆరోగ్యాలు పాడవుతున్నాయి. రూ.కోట్లు ఇచ్చినా.. మా ప్రాణాలు పోయినా మేం ఇక్కడి నుంచి కదలం అని పలువురు నిర్వాసితులు ఈటల వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు.

## రాహుల్ గాంధీ
# ద్వంద్వ విధానాలు

### హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ద్వంద్వ విధానాలు, మోసపూరిత వైఖరి టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలతో మరోసారి రుజువైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశమంతా తిరిగి రాజ్యాంగ రక్షణ కోసం ప్రవచిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ గారి ద్వంద ప్రమాణాలకు నిదర్శనం అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నామని స్వయంగా రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఇతర రాష్టాల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజ్యాంగాన్ని కాపాడుతున్నానని చెప్పుకుంటూ, అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడం రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని హరీశ్‌రావు మండిపడ్డారు.



## 28 నుంచి నవంబర్ 13
# వరకూ బీసీ కులగణన

### మాజీ ఎంపీ వి.హనుమంతరావు వెల్లడి

తెలంగాణ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు.

వార్త 2లో

## గంగారెడ్డి హత్యపై
# ప్రభుత్వం సీరియస్

- చేసిని వారిని.. చేయించిన వారినీ వదలబోం
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

వార్త 2లో



# బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపించిన కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే ఆయన కామెంట్స్ చేశారని నోటీసులో కేటీఆర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసత్య ప్రచారం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పకుంటే పరువు నష్టం దావా, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

### నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా

### నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు

### కెటిఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

# నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం కేసు

### అడ్వకేట్ ద్వారా రిప్లై దాఖలు చేసిన కొండా సురేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంత్రి కొండా సురేఖపై ప్రముఖ సినీనటుడు నాగార్జున వేసిన పరువునష్టం దావాపై నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ జరిగింది. మంత్రి కొండా సురేఖ తరఫున అడ్వకేట్ గుర్మీత్ సింగ్ రిప్లై ఫైల్ చేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 30కి వాయిదా వేసింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో నాగార్జున ఆమెపై పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠ దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాగార్జున కేసుతో మంత్రి కొండా సురేఖకు నాంపల్లి స్పెషల్ కోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. హీరో నాగార్జున వేసిన క్రిమినల్, పరువునష్టం దావా కేసులో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అక్కినేని నాగ చైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ కొండా సురేఖ చేసిన కామెంట్స్‌పై నాగార్జున కోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఓపెన్ కోర్టులో నాగార్జున సహా సాక్షులుగా ఉన్న యార్లగడ్డ సుప్రియ, మెట్ల వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని న్యాయమూర్తి ఇప్పటికే రికార్డు చేశారు. నాగార్జున అందించిన ఆధారాలను పరిగణలోకి తీసుకున్నారు. నాగార్జునపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ ఇవ్వాలని కొండాకు జారీ చేసిన నోటీసుల్లో కోర్టు పేర్కొంది.

# బిసి సమస్యల కోసం పార్లమెంట్ ముట్టడి

### 26న ముట్టడి కార్యక్రమం చేపడతామన్న కృష్ణయ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రకటించారు. జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నంద గోపాల్, ఉదయ్, నీల వెంకటేశ్, రాఘువ, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

---------

# ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

### ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు

### పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు

**మాస్కో, అక్షిత ప్రతినిధి :**





ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్లపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్‌బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశర చేశారు.

# గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్

### చేసిని వారిని..చేయించిన వారినీ వదలబోం

### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దోషులను వదిలేది లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మర్డర్ ఎవరు చేసినా.. ఎవరు చేయించినా వదిలేది లేదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని తెలిపారు.జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డితో ఇప్పటికే పీసీసీ చీఫ్ మాట్లాడారని తెలిపారు. జీవన్ రెడ్డితో నేను కూడా మాట్లాడుతా అని మంత్రి చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీలో అత్యంత సీనియర్ నేత అని... ఆయన సేవలను తాము వినియోగించుకుంటామన్నారు. పార్టీలో జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించమని వెల్లడించారు. చనిపోయిన బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి కంటే ముందే మా కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది. గంగారెడ్డి హత్యకు నాకు సంబంధం లేదని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. వేరే కారణాలతోనే గంగారెడ్డి హత్య జరిగిందన్నారు. గంగారెడ్డి హత్యతో కొందరు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను జగిత్యాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. గంగారెడ్డి హత్యపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిందే అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గంగారెడ్డి హత్యకు నిరసనగా జగిత్యాలలో నిరసనలు కూడా చేపట్టారు. ఒకనొక సమయంలో పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడే సమయంలోనూ ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితానికి కాంగ్రెస్ మంచి బహుమతి ఇచ్చింది. పార్టీలో కొనసాగడం సాధ్యం కాదు. ఇంతకాలం మానసికంగా అవమానాలకు గురైనా భరించా. ఇప్పుడు భౌతిక దాడులకు పాల్పడుతురు. దయచేసి నన్ను క్షమించండి అన్నా అంటూ జీవన్ రెడ్డి ఫోన్ కట్ చేశారు. అంతేకాకుండా... మీ పార్టీకి.. మీకు ఓ దండం.. మీ పార్టీలో నేను ఇక ఉండను.. ఇక నైనా బతక నివ్వండి అంటూ విప్ లక్ష్మణ్ కుమార్‌తో వ్యాఖ్యలు చేశారు.

అయితే గంగారెడ్డి హత్యతో జగిత్యాల జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరసనకు దిగారు. జగిత్యాలలోని పాత బస్టాండ్ ఆవరణలో నడి రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కూడా జీవన్‌రెడ్డితో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఎమ్మెల్సీ ధర్నా చేశారు. మరోవైపు గంగారెడ్డిని హత్య చేసిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అలాగే నిందితుడి నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కాల్ డేటా, వాట్సాప్ డేటాను పరిశీలిస్తున్నారు. అలాగే పోలీసులతో నిందితుడికి సంబంధాలపై విచారణ కొనసాగుతోంది.

# 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన

### మాజీ ఎంపీ వి.హనుమంతరావు వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పాలని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. ' కులగణన చేసేందుకు గ్రామాలకు, మండలాలకు అధికారులు వస్తారు. ప్రజలు వివరాలు ఇచ్చి సహకరించాలి. బీసీ కులగణన జరిగితే వారి జనాభా ఎంతో తెలుస్తుంది. ఎస్సీ, ఎస్టీలు అందరూ వారి జనాభా తెలియాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన తెలంగాణలో మొదలుపెట్టారు. గతంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. బీసీల పిల్లలు ఐఐటీ, ఐఐఎంలో చదువుతున్నారు. అందరూ కులగణనను వినియోగించుకోవాలి. వివరాలు ఇవ్వడం ద్వారా పంచాయతీ, మేయర్ ఎన్నికల్లో అందరికీ అవకాశం ఉంటుంది. ప్రధాని మోదీ పదేళ్ల నుంచి అధికారంలో ఉన్నారు. కానీ ఆయన ఇంతవరకూ కులగణన చేయలేదు. గణన జరిగితే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ వస్తుంది' అని చెప్పారు. మరోవైపు బీసీ కులగుణనపై తెలంగాణ హైకోర్టు సెప్టెంబరు 10న కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీ కులగణనపై బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో సెప్టెంబర్ 10న వాదోపవాదాలు జరిగాయి. ఈ మేరకు హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే కులగణన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈనెల 28 నుంచి కులగణన ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాతకు అభినందనల వెల్లువ...

### ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసిన కొప్పిశెట్టి దినేష్ కుమార్ గంధం రాజులు....

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ గా నియమితులైన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కాల్వ సుజాతని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన నాయకులు గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పెండ్రు రమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గంటా శ్రీనివాస్ గౌడ్ లు బుధవారం కాల్వ సుజాతను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాల్వ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రభుత్వ ఆలోచనలు సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఇంకా నమ్మకం కలుగుతుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీలో కష్టపడే వారికి తగిన గౌరవం ఇస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు గాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గాని ఏ కష్టం వచ్చినా ఆ సమస్య పరిష్కరించడానికి తాను ముందు వరుసలో ఉంటానని ఈ సందర్భంగా కాల్వ సుజాత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ ,వీణ ,సుజాత, వాణి రోజా, దుర్గా ,సరోజ తదితరులు పాల్గొన్నారు.



# గో బ్యాక్ గో బ్యాక్ అంబుజా గో బ్యాక్





రామన్నపేట అక్షిత ప్రతినిధి

గో బ్యాక్ గో బ్యాక్ అంబుజా గో బ్యాక్ అనే నిరసనల నడుమ అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. 360 ఎకరాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయనన్న అంబుజా సిమెంట్ కంపెనీని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల ఉపాధి దేవుడెరుగు పాడిపంటలు, వాయు కాలుష్యంతో ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కంపెనీ ఏర్పాటు చేయనీయమని ప్రజలు, స్థానిక నాయకులు వేలాదిగా తరలివచ్చి ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్నారు. అదేవిధంగా అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు పై నిరసనల హోరుతో ధర్నా చేపట్టారు.

## నిరసనల నడుమ అభిప్రాయ సేకరణ

స్థానిక ప్రజలు, యువత, నాయకులు కంపెనీ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ యాజమాన్యం ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టారు. ప్రజలను ఎక్కడికి అక్కడే అడ్డుకునే విధంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి వెళ్లేందుకు వీలు లేకుండా పోలీసులు ఎక్కడికి అక్కడే ఆంక్షలు విధించారు. దీంతో తమ న్యాయమైన డిమాండ్ ను తెలిపేందుకు వెళ్ళనీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు భారీ స్థాయిలో కదిలి వచ్చి కంపెనీ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.

## నాయకుల అక్రమ అరెస్టులు

ప్రజాభిప్రాయ సేకరణకు వస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ప్రజా పోరాట సమితి నాయకులు నూనె వెంకటస్వామిలను పోలీసులు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుందని విషయాన్ని తెలిపేందుకు వెళితే ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని నాయకులు మాట్లాడారు. ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లుగా తమను ఎందుకు అరెస్టు చేస్తున్నారన్నారు.

## ఇతర ప్రాంతాల వారు రాకతో గందరగోళం

ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధం లేని వారు రావడంతో దీనిని గమనించిన స్థానికులు వారిని గుర్తించి ఎందుకు వచ్చారంటూ ప్రశ్నించారు. దీంతో వారు చెప్పే పొంతన లేని సమాధానాలు విని అక్కడ గందరగోళం జరిగింది. వెంటనే వారిని ఆ ప్రజాభిప్రాయ సేకరణ నుంచి పోలీసులు పంపించేశారు. దీనిని బట్టి చూస్తే ఇతర ప్రాంత ప్రజల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ గెలవాలని ఉద్దేశం అంబుజా సిమెంట్ కంపెనీ పూనుకుందనేది తెలుస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రక్త దాన శిబిరం నిర్వహించిన వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు



వరంగల్, అక్షిత బ్యూరో

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎంజీఎం హాస్పిటల్ లో వరంగల్ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ సలీమ వరంగల్ ఏసీపి నంది రాం నాయక్ ఇంతే జార్ గంజి ఇన్స్పెక్టర్ ఎం , ఏ శుఖుర్ మాట్వాడ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ లు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంధ రక్త దాతలు పాల్గొన్నారు..రక్త దానం చేసిన దాతలను వరంగల్ ఏసిపి నంది రాం నాయక్ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.సమాజ శ్రేయస్సుకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఘనంగ నివాళులు అర్పిస్తూ ప్రాణ పాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణాలు కాపాడుటకు స్వచ్ఛంధ రక్త దానం ఎంతగానో ఉపకరిస్తుందని పోలీస్ అధికారులు అన్నారు.ఎంజిఎం రక్త నిది కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం ..వరంగల్ డిఎంహెచ్ఓ



వరంగల్, అక్షిత బ్యూరో:

ఏస్.వీ. కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు బర్త్ డే సందర్భంగా వరంగల్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. కే .వెంకటరమణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబరం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రక్త దానము ప్రాణదానంతో సమానమనీ ప్రతి యువత ఇతరుల ప్రాణాలను కాపాడడానికి రక్తదానం చేయడము వారి ఆరోగ్యానికి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపినారు ఈ రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమంలో విశేషంగా ప్రజలు ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న వారికి ఉచితంగా అవగాహన కల్పించి ,చికిత్స అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్. గోపాల్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. మోహన్ సింగ్ , ఎం.జి.ఎం. పి.పి.యూనిట్ డాక్టర్ ఎం.యశస్విని, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఆరోగ్య పర్యవేక్షకురాలు నర్మద, రామ రాజేష్ ఖన్నా , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం .. చంద్రశేఖర్



మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :

మండలంలోని గారకుంటపాలెం గ్రామంలో ఏపీఎం భాషాపాక చంద్రశేఖర్ వద్ద మార్కెట్ ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటను ప్రభుత్వం ద్వారా మద్దతు ధర పొందుటకు రైతులు కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు ఇతర కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లే ముందుగానే ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదో సరి చేసుకోవాలి. ప్రమాణాలకు లోబడి ఉంటే వ్యాపారుల గాని కొనుగోలు చేసే స్థానం గాని అట్టి సరుకుల్ని నిరాకరించడానికి అవకాశం ఉండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు స్వాగతరావు, నాగయ్య,అధ్యక్షురాలు పెద్ది నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సోమయ్య, కొండేటి మహేందర్, చెరుకుపల్లి మల్లయ్య, పూలమ్మ, శివ లీల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయప్రార్ధనా దినం కరపత్రం ఆవిష్కరన

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శిలోమి చర్చిలో జాతీయ ప్రార్ధనా దినం కరపత్రం ఆవిష్కరించిన పాస్టర్ కొత్తపె లి ఫిలోమి,తెలంగాణ రాష్ట్ర క్రిస్టియనుమాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 27వ తారీకు ఎల్బీ స్టేడియం.హైదరాబాదులో జాతీయ ప్రార్ధనా దినం జరుగుతుందని తెలిపారు. జాతీయ రాష్ట్ర ప్రజ సుఖ సంతోషాలతో ఉండాలని. మరియు దేశము రాష్ట్రాలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చెందాలని.మరియు దేశం రాష్ట్రాలు సుఖశాంతులతో మెలగాలని ఆయన పేర్కొన్నారు. శాంతి సౌభాగ్యంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ అసోసియేష




అసోసియేషన్ సభ్యుడు అల్లం ప్రభాకర్ రెడ్డి, సూర్యాపేట పాస్టర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు కరుణాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు జలగం డేవిడ్. కోదాడ నియోజకవర్గ బిషప్ సుదర్శన్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు జిల్లా శ్యామ్సన్ మరియు పాస్టర్లు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే కేసులు నమోదు చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్, అక్షిత బ్యూరో:



నేరఆరోపణ తో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.బుధవారం ఉదయం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పరకాల ఏసీపీ కిశోర్, ఇన్స్ స్పెక్టర్ సంతోష్ మొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ముందుగా రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు సంతోష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, ఎస్. ఐ పరమేశ్వర్ తో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

## పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామ

## ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ

అక్షిత న్యూస్ నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ అధ్యక్షతన నెక్కొండ మండలంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్ లు పాల్గొని వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు సంవత్సరాలుగా ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,125 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పై చదువుల కోసం విద్యార్థులు తల్లిదండ్రులు వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వాటిని విడుదల చేసినందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది కానీ మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ సిద్దు బన్నీ విజేందర్ రాకేష్ రవి కావ్య స్రవంతి దీప్తి మనిషా మేఘన బిందు అనుప్రియ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్ చైర్మన్‌ల నియామకం పట్ల హర్షం...

## మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొ.ఇటిక్యాల పురుషోత్తంని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ఉన్నత విద్య విధి విధానాలు ఉండాలని, అంతేకాకుండా ఉన్నత విద్య విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని అందుకు విద్యావస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టవల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత విద్యను పరిశ్రవలకు అను సంధానం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అందుకు ప్రభుత్వం ఉన్నత పదవులలో నియమించిన ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎంతో అనుభవం ఉన్నవారిని వారితో ఉన్నత విద్యలో సమూల మార్పులు చోటుచేసుకుంటాయని అనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.





www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# శామ్‌సంగ్ కార్మికుల చారిత్రాత్మక విజయం






తమిళనాడు లోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్ లోని బహుళజాతి సంస్థ శామ్‌సంగ్ కంపెనీలో 37 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సమ్మెలో కార్మికులు అద్భుత విజయం సాధించారు. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభమైన ఈ సమ్మెకు సిఐటియు నాయకత్వం వహించింది.సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి, పోరాడుతున్న కార్మికులను లోబరుచుకోవటానికి, బెదిరించటానికి యాజమాన్యం విశ్వప్రయత్నాలు చేసింది. ప్రభుత్వం, పోలీసులు ప్రత్యక్షంగా యాజమాన్యానికి మద్దతు ప్రకటించారు. సమ్మెలో ఉన్న కార్మికులు చెక్కు చెదరని విశ్వాసంతో, సడలని పట్టుదలతో పోరాటాన్ని కొనసాగించటంతో 'శామ్‌సంగ్ యాజమాన్యం, తమిళనాడు ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చాయి. కార్మికులతో చర్చలు జరిపిఅన్ని డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని, సమ్మెలో ఉన్న ఏ ఒక్క కార్మికుణ్ణి తొలగించబోమని, కక్ష సాధింపులకు పూనుకోబోమని రాతపూర్వక సమాధానం అందించాయి. దీంతో కార్మికులు సమ్మెను విరమించి అక్టోబర్ 17వ తేదీ నుంచి విధులకు హాజరయ్యారు.దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ కంపెనీకి భారతదేశంలో ఉన్న రెండు ప్లాంట్లలో ఒకటి తమిళనాడు కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూరు సమీపంలోని శృంగేరి చత్రంలో వుండగా, రెండవది ఢిల్లీ సమీపంలోని నోయిడాలో వున్నది. శామ్‌సంగ్ ఆదాయం రూ.5 లక్షల కోట్లు. ప్రపంచమంతటా ఏడాదికి రూ.4 లక్షల కోట్ల ఆదాయం వస్తే భారతదేశం నుండి రూ.లక్ష కోట్లు వస్తుంది. 30 శాతం వస్తువులు భారతదేశంలోనే ఉత్పత్తి అవుతాయి. ఇక్కడి నుంచి 15 దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కడ అత్యంత అధునాతన ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, టీవీలు ఉత్పత్తి అవుతాయి. 1700 మంది పర్మినెంట్, 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఇందులో పని చేస్తారు. మొత్తం 4700 మంది 17 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. అయితే ఇక్కడ ఏ ట్రేడ్ యూనియన్ లేదు.అధిక పని గంటలు, పని భారం, జీతాల కోత, తక్కువ జీతం, కక్ష సాధింపులను కార్మికులు ఆత్మగౌరవం చంపుకుని ఇప్పటిదాకా భరించారు. తక్కువ జీతం అది కూడా అసమానతలతో కూడిన వేతనాలు ఇస్తున్నారు. ఒకే సర్వీసు ఉన్నప్పటికీ యాజమాన్యం ఇష్టం వచ్చిన రీతిన జీతాలు చెల్లిస్తున్నది. విశ్రాంతి గదులు లేవు. బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు లేవు.ప్రపంచంలో వారానికి 35 పని గంటల పని విధానం ఉండగా భారతదేశంలో 48 గంటలు, దక్షిణ కొరియాలో 42 గంటలుగా ఉంది. కానీ ఈ కంపెనీలో 66 గంటలుగా ఉంది. వారాంతపు సెలవులు లేవు. పండుగలు, జాతీయ సెలవులు లేవు. ఇక్కడ రెండు షిఫ్టులు వుంటాయి. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, రాత్రి 8 నుండి ఉదయం 8 గంటల వరకు 12 గంటలుగా ఉంటుంది. హఠాత్తుగా డబుల్ డ్యూటీ వేస్తారు. ఏకబిగిన 24 గంటల పని చేయమంటారు. ఇది చాలా కష్టంగా ఉంటుందని కార్మికులు చెబుతున్నారు.శ్రీపెరంబదూర్ చుట్టుపక్కల గ్రామాల నుండి కార్మికులు పనికి వస్తుంటారు. ఉదయం 8 గంటల షిఫ్టుకు రావాలంటే 5 గంటలకే నిద్ర లేవాలి. రాత్రి 8 గంటలకు దిగి తమ గ్రామాలు చేరాలంటే రాత్రి 10 దాటుతుంది. పడుకునేటప్పటికి 11 గంటలు దాటుతుంది. కేవలం 5 గంటలు మాత్రమే నిద్రపోవడానికి ఉంటుంది. ఈ కారణంగా కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.ఒక వస్తువును బిగించడానికి 'రోబో'కి 9.3 నిమిషాలు కేటాయిస్తారు. అదే కార్మికుడికి అయితే 9 నిమిషాలు మాత్రమే. రెప్పపాటున ఏ మాత్రం ఏమారినా మిషన్ ముందుకు వెళ్లిపోతుంది. అలా వెళ్లిపోయిందంటే నెగిటివ్ మార్కులు వేసి జీతాలలో కోత విధిస్తారు. కనురెప్ప వేయకుండా 12 గంటలు పని చేయాలి. సిబ్బంది కొరత ఉంటుంది. సహాయకులు ఉండరు. కాలకృత్యాలు కూడా బిగపట్టాల్సిందే. రోబో కంటే స్పీడుగా కార్మికులతో పని చేయించుకుంటున్నారు.దక్షిణ కొరియాలో శిక్షణ పూర్తి చేసుకుని 16 సంవత్సరాల సర్వీసు ఉన్న స్కిల్డ్ కార్మికుడి జీతం రూ. 26 వేలు. కాగా దక్షిణ కొరియా సియోల్‌లో పని చేస్తున్న పని చేస్తున్న శామ్‌సంగ్ ఉద్యోగి రూ. జీతం 3 లక్షలా 50 వేలు. యాజమాన్యం ఇష్టానుసారంగా జీతాలు నిర్ణయిస్తుంది. జర్మనీలో ఒక ఉద్యోగికి ఇచ్చే సంవత్సర జీతంతో ఇద్దరు అమెరికన్లకు, నలుగురు యూరోపియన్లకు%ొ% అదే ఇండియన్లు అయితే 118 మందికి చెల్లిస్తారు. భారతీయ కార్మిక శక్తి అంత చౌక. అందుకే దోపిడీ చేయడానికి ఈ కార్పొరేట్ సంస్థ ఇక్కడకు వచ్చింది.గత పదిహేడు సంవత్సరాలుగా ఈ కష్టాలు భరించలేని శామ్‌సంగ్ కార్మికులు తమ బతుకు భద్రత కోసం సిఐటియు నాయకత్వాన 'శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్'ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే కార్మిక సంఘం పెట్టుకోవడానికి యాజమాన్యం ఒప్పుకోలేదు. పైగా సిఐటియు అసలు అవసరం లేదని కార్మికులను గదులలో నిర్బంధించి బెదిరించింది. యూనియన్ రిజిస్టర్ కాకుండా అనేక ఆటంకాలు కల్పించింది.పేరులో శామ్‌సంగ్ ఉన్నందున యూనియన్ ఏర్పాటు చెల్లదన్నారు. తమకు పేటెంట్ హక్కు ఉందని, కార్మిక చట్టాలు వర్తించవని అభ్యంతరం చెప్పారు. వస్తువులపై పేటెంట్ గానీ చట్టాలపై వర్తించదని సిఐటియు వాదించింది. సంఘానికి సిఐటియు కార్యాలయ చిరునామా ఉందని, అది రాజకీయ కార్యాలయంగా ఉందని, తమ సంస్థలో రాజకీయ పార్టీలకు ప్రవేశం లేదని చెప్పారు.యూనియన్‌లో ఫ్యాక్టరీ కార్మికులే ఉండాలి, బయటి వారు ఉండకూడదన్నారు. బయటి వ్యక్తులకు గాని, నాయకులకు గాని, సంఘాలకు గాని అనుమతి లేదని ఆక్షేపించారు.

## మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని కమిషనర్లను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం రోజు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి లను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్, రాయదుర్గం, మంజీర డైమండ్ హిట్స్, నల్లగండ్ల హుడా కాలనీ, నానక్ రామ్ గుడా లలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కోరారు. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ను కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు.. పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అలోక్, అతుల్, మోహిత్, రాకేష్, రాజీవ్ పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి -అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు టౌన్ ఏసీపీ రమణమూర్తి విద్యుత్ శాఖ డిఈతో కలసి బాణసంచా దుకాణాల దారులతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ మున్సిపల్ అగ్ని మాపక శాఖలు విద్యుత్ శాఖ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దుకాణాల సమీపంలో ఇసుక నీరు, రెండు ఫైర్‌ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.దుకాణదారులు తప్పని సరిగా తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. బాణసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు ం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి..

ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు మాత్రం మారడం లేదు..

సిఐటియు దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి.డిమాండ్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈనెల 25న చలో హైదరాబాద్ జయప్రదానికి సహకరించాలని. దుండిగల్ గండిమైసమ్మ మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేనందున. ఆర్వో సునంద అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను విస్మరించడం సరైనది కాదని అన్నారు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా కార్మికుల మరణిస్తే మట్టి ఖర్చులు నిమిత్తం 30000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అవకాశం ఇవ్వాలని ప్రమాదాల్లో మరణిస్తే 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ పోరాటంలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు నరసింహ. సురేందర్. ఎల్లయ్య. క్రాంతి .విజయ రాణి జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నిర్మూలనకు పారిశుద్ధ్య పనులు చేపడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది

### మెడికల్ క్యాంపు ను సందర్శించిన ఎంపీడీవో భూపాల్ రెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా గ్రామంలో అతిసార విజృంభిస్తుండడంతో ప్రజలు ఎక్కువ రోగాల బారిన పడకుండా ఉండుటకు పంచాయితీ రాజ్ అధికారులు మండల కేంద్రంలోని పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం గ్రామంలో పలు వీధుల్లో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్త తొలగించి ,రోడ్ల వెంట బ్లీచింగ్ చల్లి, శానిటేషన్ చేశారు. ఎంఈఓ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ వద్ద మట్టి తరలించి పిచ్చి మొక్కలను జేసిబి ద్వారా తొలగించి స్థలం శుభ్రం చేశారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఎంపీడీవో భూపాల్ రెడ్డి బుధవారం సందర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి డయేరియా కేసుల వివరాలు తెలుసుకున్నారు.అతిసార నియంత్రించే వరకు వైద్యులకు సహకారం అందిస్తామని తెలిపారు. వైద్య సిబ్బందితో పాటు శానిటేషన్ పనుల కోసం గ్రామపంచాయతీ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. కాగా బుధవారం 4 కొత్త కేసులు నమోదయ్యాయి. ఒకరిని హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేశారు. 30 మంది వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కాగా వైద్య శిబిరంలో సెలెన్ బాటిల్ లు, ఇంజెక్షన్ లు అందుబాటులో ఉన్నాయని,






ఇంకా ఏమైనా మెరుగైన సేవలు అందించాలి అనుకుంటే సలహాలు , సూచనలు ఇవ్వాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తమ యొక్క తాపత్రయమని డాక్టర్ సచిన్ అన్నారు.

## భూమి కోసం అన్నను హతం చేసిన తమ్ముడు

### తమ్ముడితో పాటు నల్గురు నిందితుల అరెస్టు

### డీఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో కాకునూరి కొండయ్యను ఈ నెల 16న హత్య చేయించిన తమ్ముడు కాకునూరి శ్రీను మరో నల్గురు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం నారాయణపురం చెందిన కాకునూరి నరసింహాలుకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కాకునూరి లింగయ్య, కాకునూరి కొండయ్య, కాకునూరి శ్రీనివాసులు ఉన్నారు. వీరిలో కాకునూరు లింగయ్య గత కొంతకాలం క్రితం మరణించారు. వీరికి తండ్రి ద్వారా సంక్రమించిన ఆరు ఎకరాల భూమిని పెద్ద అన్నయ్య చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా రెండో అన్నయ్య కొండయ్యకు సంబంధించిన భూమిని కూడా మొత్తంగా ఆరెకరాలను కాకునూరు శ్రీను తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ విషయం ఇటీవల కాలంలో బయటపడటంతో కాకునూరి కొండయ్య శ్రీనును భూమిని తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని పట్టుబట్టడమే కాకుండా పెద్ద మనుషుల్లో పంచాయతీ పెట్టారన్నారు. కాకునూరి శ్రీను పెద్ద అన్న లింగయ్యకు సంబంధించిన భూమి రెండు ఎకరాలు, రెండో అన్న కొండయ్యకు సంబంధించిన రెండు ఎకరాలు భూమిని తిరిగి ఇవ్వాలని మనసులో లేకపోవడంతో కొండయ్యపై కక్ష పెంచుకొని సుపారి మాట్లాడుకుని కిరాయి మనుషులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామిలకు రూ.50 వేలు చెల్లించి వారితో కలిసి ఈ నెల 16 మధ్యాహ్నం కొండయ్య ఇంట్లోకి చొరబడి ఆయనపై దాడి చేసి కత్తితో పొడిచి ఆయనని ఆటోలో చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్న సహాయంతో ఎత్తుకుపోతుండగా చుట్టుపక్కల వారు గమనించి వారిని అడ్డుకోవడంతో కొండయ్యను అక్కడ వదిలేసి పరారయ్యారన్నారు. చుట్టుపక్కల వారు కొండయ్యని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కాకునూరి శ్రీను, సాముల నాగరాజు, పందిరి లింగుస్వామి, చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్నలను అరెస్ట్ చేసి విచారించి బుధవారం స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ కె.వీరబాబు, మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్యలు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రెండో టెస్ట్‌కు రిషబ్ పంత్ అందుబాటులో ఉంటాడా..? కీలక అప్‌డేట్ ఇచ్చిన హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా, న్యూజిలాండ్ మధ్య పుణే వేదికగా రెండోటెస్ట్ జరుగనున్నది. వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ కీలక సమాచారం అందించాడు. పంత్ ఫిట్‌గా ఉన్నాడని.. పుణె టెస్టులో ఆడేందుకు రెడీగా ఉన్నట్లు చెప్పాడు. బెంగళూరు టెస్టులో రెండోరోజు కీపింగ్ చేస్తున్న సమయంలో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పంత్ స్థానేలో ధృవ్ జురెల్ కీపర్ బాధ్యతలు స్వీకరించాడు. పంత్ మొదటి టెస్టులో బ్యాకింగ్ వచ్చినా.. వికెట్ కీపింగ్‌కు మాత్రం రాకపోవడంతో రెండో టెస్టు ఆడడంపై అనుమానాస్పదంగా మారింది. రెండోటెస్టుకు ముందు విలేకరుల సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ.. పంత్ పూర్తిగా క్షేమంగా ఉన్నాడని.. రెండో టెస్ట్‌లో కీపింగ్ చేస్తాడని తెలిపారు. మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న పంత్ కొద్దిసపు వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేశాడు. మూడు మ్యాచుల సిరీస్‌లో టీమిండియా ఇప్పటికే 0-1తో వెనుకబడింది. రెండోటెస్టుకు ప్లేయింగ్ 11పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సైతం గాయం నుంచి కోలుకున్నాడు. న్యూజిలాండ్ జట్టులోని ఎడమచేతి బ్యాట్స్‌మెన్‌ను దృష్టిలో పెట్టుకొని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నారు. ప్లేయింగ్ 11 ఎంపికపై మ్యాచ్ రోజునే నిర్ణయం తీసుకుంటామన్నాడు. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటికే మూడు మ్యాచులు ఆడాడు. వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో భారత జట్టు పర్యటించాల్సి ఉంది. ఈ క్రమంలో బుమ్రాపై భారం పడకుండా చూడాలని బీసీసీఐ భావిస్తున్నది. ఈ సందర్భంగా గౌతమ్ గంభీర్ న్యూజిలాండ్‌తో సిరీస్ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు 10-12 రోజుల సమయం ఉంటుందన్నాడు. దాంతో ఫాస్ట్ బౌలర్లకు విశ్రాంతి తీసుకునేందుకు తగినంత సమయం దొరుకుతుందని చెప్పాడు. రెండో టెస్ట్ తర్వాత బుమ్రాపై భారం పడకుండా ఉపశమనం కల్పిస్తారా? లేదా చూడాల్సిందే. అయితే, బుమ్రాతో పాటు ఫాస్ట్ బౌలర్లందరు ఫిట్‌గా ఉండాలని కోరుకుంటున్నామని గౌతీ తెలిపాడు.





# తెలుగు టైటాన్స్‌కు వరుసగా రెండో ఓటమి..

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**

ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఆతిథ్య తెలుగు టైటాన్స్‌కు వరుసగా రెండో పరాభవం ఎదురైంది. మంగళవారం రాత్రి స్థానిక జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 22-52తో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓడింది. జైపూర్ సారథి అర్జున్ దేశ్వాల్ ఏకంగా 19 పాయింట్లతో విజృంభించాడు. అతడితో పాటు అభిషేక్ (8), సుర్జీత్ (4) రాణించారు. వీళ్ల ధాటికి టైటాన్స్ నాలుగు సార్లు ఆలౌట్ అయింది. టైటాన్స్ తరఫున పవన్ సెహ్రావత్ (7), విజయ్ మాలిక్ (5) పోరాడారు. ఆట తొలి అర్ధభాగం మొదటి పది నిమిషాల్లో టైటాన్స్ ఆధిపత్యం ప్రదర్శించినా తర్వాత మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. రెండో భాగంలో జైపూర్ విజృంభణతో టైటాన్స్ డీలా పడింది.



# భారత్‌కు తీవ్ర అన్యాయం.. కామన్వెల్త్ క్రీడల నుంచి ఆ గేమ్స్ ఔట్

**ఢిల్లీ: అక్షిత ప్రతినిధి :**

నాలుగేండ్లకోసారి జరిగే కామన్వెల్త్ క్రీడల (సీడబ్ల్యూజీ)లో భాగంగా 2026లో స్కాట్లాండ్‌లోని ప్రఖ్యాత గ్లాస్గో నగరంలో జరగాల్సి ఉన్న కామన్వెల్త్ క్రీడలకు ముందే భారత క్రీడాలోకానికి తీవ్ర అన్యాయం! 2026 జులై 23 నుంచి ఆగస్టు 2 దాకా జరుగబోయే 23వ కామన్వెల్త్ క్రీడలలో మన క్రీడాకారులు పతకాలు సాధించే పలు కీలక క్రీడాంశాలలోని తొమ్మిదింటిని తొలగిస్తున్నట్టు మంగళవారం కామన్వెల్త్ క్రీడా సమాఖ్య ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ అధికంగా పతకాలు సాధించే బ్యాడ్మింటన్, రెజ్లింగ్, షూటింగ్, టేబుల్ టెన్నిస్, హాకీ, స్క్వాష్ వంటి వాటితో పాటు ట్రయథ్లాన్, నెట్ బాల్, రోడ్ రేసింగ్, గత ఎడిషన్‌లో చేర్చిన క్రికెట్ (మహిళల టీ20)నూ నిర్వాహకులు తొలగించారు. 2022 బర్మింగ్‌హామ్‌లో 19 క్రీడాంశాలతో ఈ క్రీడలను నిర్వహించగా 2026 ఎడిషన్‌కు గాను వాటిలో తొమ్మిదింటిని పక్కనబెట్టడం గమనార్హం. పలు ఈవెంట్స్‌ను తొలగించిన సమాఖ్య.. మరో 10 క్రీడాంశాలను చేర్చుతున్నట్టు తెలిపింది. వ్యయ నిర్వహణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు వెల్లడించింది. 'మెగా ఈవెంట్‌లో బహుళ క్రీడల అనుభూతిని ఆస్వాదించేలా చేయడంతో పాటు వ్యయ, నిర్వహణ మధ్య సమతుల్యతను పాటిస్తాం' అని సీడబ్ల్యూజీ తెలిపింది.



# అదానీ చేతికి ఓరియంట్ సిమెంట్

**న్యూఢిల్లీ,**

అదానీ కన్ను పడిందంటే చాలు అది భస్మం కావాల్సిందే..అన్నట్టు సాగుతున్నది ఆయన తీరు. దేశీయ వ్యాపార సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా ఎదుగుతున్న గౌతమ్ అదానీ..సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పలు సిమెంట్ కంపెనీలను హస్తగతం చేసుకున్న అదానీ తాజాగా తన కన్ను ఓరియంట్ సిమెంట్‌పై పడింది. దక్షిణాదితోపాటు ఉత్తరాది మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వేగంగా ప్రణాళికలు రచిస్తున్నారు. దీంట్లో భాగంగానే సీకే బిర్లా గ్రూపునకు చెందిన ఓరియంట్ సిమెంట్‌ను రూ.8,100 కోట్లతో కొనుగోలు చేయడానికి ముందుకొచ్చారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ తయారీగా వెలుగొందుతున్న అంబుజా సిమెంట్..సీకే బిర్లాతోపాటు నిర్దిష్ట వాటాదారులకు చెందిన 46.8 శాతం వాటాను రూ.3,791 కోట్లతో కొనుగోలు చేయబోతున్నది. దీంతోపాటు మరో 26 శాతం వాటాను ఒపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కొనుగోలుకు అయ్యే నిధులను అంతర్గత వనరుల ద్వారా సేకరిస్తున్నది. ఈ ఏడాది అంబుజా కొనుగోలు చేసిన రెండో ఒప్పందం ఇది కావడం విశేషం. ఓరియంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న రెండు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. దీంతో అంబుజా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 97.4 మిలియన్ టన్నులకు చేరుకోనున్నది. 2028 నాటికి దేశవ్యాప్తంగా 140 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న అదానీ గ్రూపు చిన్న స్థాయి సంస్థలను కొనుగోలు చేస్తున్నది. తన పోటీ సంస్థయైన అల్ట్రాటెక్ సిమెంట్ కెపాసిటీ 149.5 మిలియన్ టన్నులు.

## చిన్న సంస్థలే లక్ష్యం

సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు దేశీయ కుబేరుడు గౌతమ్ అదానీ. ఇప్పటికే పలు చిన్న స్థాయి సంస్థలను తన ఖాతాలో వేసుకున్న ఆయన..ప్రస్తుతం తన కన్ను మధ్యస్థాయి సంస్థలపై పడింది. మూడు నెలల క్రితం హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న పెన్నా సిమెంట్‌ను కొనుగోలు చేసిన ఆయన తాజాగా అతిపెద్ద సంస్థయైన అల్ట్రాటెక్‌ను ఢీ కొట్టడానికి సిద్ధమయ్యారు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# టయోటా రుమియన్

**బెంగళూరు,**

ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని టయోటా కిర్లోస్కర్.. దేశీయ మార్కెట్లోకి 'రుమియన్' నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. లిమిటెడ్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ మాడల్‌ను ప్రీమియం టీజీఏ ప్యాకేజ్ కింద రూ.20,608 విలువైన ప్రయోజనాలు కల్పిస్తున్నది. ఈ నెల 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ కారు రూ.10.44-13.73 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నది.



# బస్సులు రాకపోవడంతో... విద్యార్థులు చదువుకు దూరం...

**రుద్రారం నుండి కొడంగల్ కు రెండు బస్సులు రావాలి**

**ప్రభుత్వాలు మారుతున్న. అధికారులు మారుతున్న విద్యార్థుల సమస్యలు తీరడం లేదు**

**ఎస్.ఎఫ్.ఐ ఉపాధ్యక్షులు అనిల్ జిల్లా సహాయ కార్యదర్శి**



రాజుకుమార్‌గౌడ్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ మండలం లోని రుద్రారం, టేకుల కోడ్, అన్నారం, అంగడి రాయిచూరు, లక్ష్మీ పల్లి, చిట్లపల్లి, సంగాయపల్లి గ్రామాల నుండి అధికసంఖ్యలో విద్యార్థులు కొడంగల్ కు చదువుకోడానికి వెళ్తున్నారని, విద్యార్థుల సంఖ్య కు సరిపడా బస్సులు లేకపోవడంతో, వచ్చే బస్సు సమయానికి రాకపోవడంతో ఒక్కోసారి కొడంగల్ వెళ్ళడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి రాజు కుమార్ గౌడ్ లు వాపోయారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు కానీ విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సమయానికి బస్సులు రాకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారనీ, సమయానికి బస్సులు పంపించాలని పలుమార్లు డిపో మేనేజర్ లకు వినతిపత్రం సమర్పించినప్పటికీ తీరు మారలేదు సమయానికి బస్సులు రావడం లేదన్నారు.ఇప్పటికైనా రుద్రారం నుండి కొడంగల్ వరకు విద్యార్థుల సమయానికి రెండు బస్సులు పంపించాలని, లేకపోతే విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు నగేష్, నరేష్, స్రవంతి, గోపాల్, పావని, స్పందన, అశ్విని, శేఖర్, చాన్నష, నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ఊగ వెంకటమ్మ, కొండాపురం గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్ లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, కొండాపురం గ్రామానికి చెందిన రాజారపు రాజుతెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ దృష్టికి తీసుకురాగా, నిరుపేద కుటుంబానికి చెందినవారు అని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రెండు కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం ఆయిల్ అందించాలని ఎస్ఆర్ఆర్ టీం సభ్యులకు ఆదేశాలు జారీ చేయగా, వల్లాల సుధాకర్ బుధవారం రోజు వారి స్వగృహాలకు వెళ్లి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజారపు రాజు, కొండ యాకయ్య, ఎండి ఖదీర్, సదానందం, రామ్మూర్తి,, ఐలయ్య, మహేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మా భవిష్యత్తుకు భరోసా ఏది ..?

**సిమెంట్ కంపెనీ పెట్టి మా బాల్యాన్ని ,బడి చదువుల్ని ,భవిష్యత్తుని ప్రశ్నార్థకం చేయొద్దు**

**ప్రజాభిప్రాయ సేకరణలో ప్లకార్డు పట్టుకొని చిన్నారి సైతం నిరసన**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

పర్యావరణాన్ని ప్రజారోగ్యాన్ని పచ్చని పల్లెల్లో వ్యవసాయాన్ని విధ్వంసం చేసే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పడం మూలంగా భవిష్యత్తు తరాలు తీవ్రమైన అనారోగ్య బారిన పాడే ప్రమాదం ఉందని జనావాసాల మధ్య పరిశ్రమ నెలకొల్పి భవిష్యత్తు తరాల జీవన విధానాన్ని ప్రశ్నార్ధకం చేయొద్దని ఈరోజు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వేలాదిమందిగా పాల్గొన్నారు ఒక చిన్న పాప గో బ్యాక్ అంబుజా గో బ్యాక్ ఆదాని అంటూ వినూత్నంగా నిరసన తెలపడం జరిగింది.

## కుమార్ యాదవ్ సతీమణి దశదినఖర్మ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి సత్యం రావు.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ , బిసి సంఘం నాయకులు అందెల కుమార్ యాదవ్ సతీమణి పెద్దకర్మ కు శేరిలింగంపల్లి నియోజకవర్గం పి.సి.సి ప్రతినిధి సత్యం రావు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు బేరి రాంచందర్ యాదవ్ వారితో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎ బ్లాక్ ప్రెసిడెంట్ మియాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇలియాస్ షరీఫ్ , సీనియర్ నాయకులు గఫుర్, ఖమర్ పాషా , జిల్లా అధికార ప్రతినిధి భరత్ గాంధీ రెడ్డి , ప్రధాన కార్యదర్శి అనిల్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దుర్గేష్ , దుర్గ దాస్, ముక్రమ్ విజయ లక్ష్మి పాల్గొన్నారు .

## ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన కర్రోళ్ల చరణ్

సంగారెడ్డి అక్టోబర్ 23 అక్షిత బ్యూరో:సిద్దిపేట్ జిల్లా చేర్యాల పట్టణానికి చెందిన కర్రోళ్ల చరణ్ రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. గీత తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కర్రోళ్ల చరణ్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో తన అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టులో స్థానం పొందారు. తదుపరి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు చరణ్ ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది , తోటి మిత్రులు అభినందించారు.




## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం కొమ్మూరికి జేపీసీ వినతి



**చేర్యాల అక్టోబర్ 23 అక్షిత ప్రతినిధి:**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాల జేపీసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో జనగామ డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత భౌగోళిక, రాజకీయ, సామాజిక ఆర్థిక పరిస్థితులపై తమరికి ఎంతో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నారని, 2009లో నియోజకవర్గాల పునర్విభజన మొదలుకొని 2016 లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నూతన జిల్లాల ఏర్పాటులో, చేర్యాల ప్రాంతంలోని నాలుగు మండలాలను సిద్దిపేట జిల్లాలో కలిపి డివిజన్ పరంగా రెండు మండలాలను హుస్నాబాద్, రెండు మండలాలను సిద్దిపేట కు, అసెంబ్లీ నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్దిపేటకు ప్రాంతాలకు ఇష్ట రాజ్యాంగ వారి రాజకీయ స్వలాభం కోసం విడదీశారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేర్యాల ప్రాంతానికి పూర్వం వైభవం తీసుకురావడం కోసం ఈ ప్రాంతానికి చెందిన అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, విద్య, ఉపాధ్యాయ తదితర సంఘాలు ఏకమై జేపీసీగా ఏర్పడి దాదాపు 8 సంవత్సరాల పాటు ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు ఎన్నో ఉద్యమాలు చేపట్టినా గాని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లడంతో పాటు అనేకమంది ఉద్యమకారులపై కేసులు పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఒప్పించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటన చేయించాలని పేర్కొన్నారు. ఈ విషయాలపై ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం నాడు ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ లో ఉండి నాటి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రప్పించి చేర్యాలలో పెద్ద ఎత్తున ధర్నా చేశామని, చేర్యాల పూర్వం వైభవం కోసం జేపీసీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాలకు ఊపిరి పోసిన గడ్డ, చేర్యాల ఈ ప్రాంతానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్,హరీష్ రావు వారి స్వార్థం కోసం వాడుకొని మోసం చేశారని మండిపడ్డారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా చేర్యాల ప్రాంతానికి జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం రెవెన్యూ డివిజన్ గా, నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంగా త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ జేపీసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, తోకల ఉమారాణి, అందే అశోక్, అందే బీరన్న, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, చంద శ్రీకాంత్, కొమ్ము రవి, మహాదేవుని శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, ఈరి భూమయ్య, అందె నాని బాబు, పుర్మ సంజీవరెడ్డి, మన్నే సత్య వర్ధన్,బండి శ్రీనివాస్, నంగి కనకయ్య, బండారి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలపై ఇండస్ట్రీ మీట్

**రాజేంద్రనగర్‌లో జరిగిన వరిపై జరిగిన చర్చల్లో మిర్యాలగూడ రైస్ మిల్లర్లు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాదులోని రాజేంద్రనగర్ ఐసిఏఆర్ –ఐఐఆర్ఆర్, ఇండస్ట్రీ మీట్ఐసిఏఆర్ డైరెక్టర్. డాక్టర్ ఆర్ ఎం సుందరం. అఖిల భారత వ్యవసాయ శాస్త్రవేత్తలు, అతిథులు రైస్ మిల్లర్స్ సౌత్ ఇండియా అసోసియేషన్ అధ్యక్షులు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, తెలంగాణ రైస్ మిల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు ఐసిఆర్ వారు నూతనంగా ప్రవేశపెట్టే వరి వంగడాలను, పొలాలను పరిశీలించారు. సౌత్ ఇండియా రైస్ మిల్ ఇండస్ట్రీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మిల్లర్స్ సూచనలు చేస్తూ రాష్ట్రంలో పండించే వాటిలో 75శాతం సన్నధాన్యం ఉత్పత్తి అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తూ విత్తనాభివృద్ధికి తోడ్పడుతూ తక్కువ కాలంలో ఉత్పత్తి అయ్యేవిధంగా దానిని రూపొందించి ఏ తెగుల్ల బారిన పడకుండా అధిక దిగుబడి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే రాష్ట్రానికి కావలసిన బియ్యం మొత్తం సన్నవాటినే కోరుకునే అవకాశం కలదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంతో పాటు భారతదేశంలో సన్నబియ్యంని కోరుతున్నారు నాణ్యమైన బియ్యం అడుగుతున్నారు కొనుగోలు చేయుచున్నారు. దేశ విదేశాలలో కూడా మన సన్న బియ్యం చాలా డిమాండ్ ఉన్నదని ఉత్పత్తులను ఎక్కువ శాతం దిగుబడి వచ్చే సన్నారకాలకు సంబంధించిన సీడ్స్ ని ఏర్పాటు చేసే విధంగా చేయాలని దాని ద్వారా రైతుకు, వినియోగదారులకు కానీ అందుబాటులో అన్ని ఉండేవిధంగా ఉంటాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్నంలో ప్రోటీన్ లేదని షుగర్ వస్తుందని తగ్గించారు. దాన్ని తగ్గట్లుగా దానికి సరిపడ ప్రోటీన్లు వచ్చే విధంగా సైంటిస్టులు దాన్ని తయారు చేయించి అందరూ కనీసం ఒక పూటైనా కానీ తప్పనిసరిగా అన్నం తినే విధంగా చూడాలని సైంటిస్టులకు తెలిపారు.



వ్యవసాయ క్షేత్రంలో వివిధ రకాల వరి సన్న రకాలు దొడ్డు రకాలు వ్యవసాయ పొలాలను పరిశీలించారు.ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఇండియన్ ఇనిస్ట్యూట్ రీసర్చ్ టెక్నాలజీ వారికి ధన్యవాదాలు తెలిపారూ.సౌత్ ఇండియా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి దేవేందర్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి,రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు. కర్నాటి రమేష్, రంగినేని నవీన్, జుగుల్ కిషోర్, అశోక్ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ మంచికొండ నరసింహ, మిల్లర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గాంధీజీ విద్యార్థులకు లాకప్ సెల్ కేసులపై అవగాహన - నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



పోలీసుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఆద్వర్యంలో స్థానిక గాంధీజీ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుడు పేపర్ పై వ్రాత పూర్వకంగా రాసిచ్చిన ఫిర్యాదును స్వీకరించి,ఫిర్యాదులోని విషయాన్ని బట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. స్టేషన్ పరిధిలోని రిసెప్షన్, లాకప్పు సెల్ కేసుల నమోదు వివరాల పట్టిక స్టేషన్ పరిధి మండలంలోని వివిధ రూట్ల వివరాలను కేసుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆన్నారు. మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా ప్రాంగణంలో ఎంపిహెచ్ డబ్ల్యు(మహిళ )/ఏఎన్ఎం శిక్షణ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం- ఖమ్మం మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేత



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**


ఖమ్మం మహిళా ప్రాంగణం దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం టేకులపల్లి ఖమ్మం నందు ఉచిత ట్రైనింగ్ ఎంపిహెచ్ డబ్ల్యు(మహిళ )/ఏఎన్ఎం 2024-2025 విద్యాసంవత్సరమునకు గాను బ్యాచ్ ప్రారంభించామని తెలిపారు.ఎంపిహెచ్ డబ్ల్యు(మహిళ )/ఏఎన్ఎం ట్రైనింగ్ 2024- 2025 విద్యాసంవత్సరము బ్యాచ్ మొదటి సంవత్సరములో ప్రవేశించు నిమిత్తము ఇంటర్ మీడియట్ (ఏగ్రూపు వారైనా) పూర్తి చేసిన 17 సంవత్సరములు నిండి ఉన్న మహిళా అభ్యర్థుల నుండి 25-10-2024 వరకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించబడును. కావున ఈ అవకాశమును విద్యార్థులు వినియోగించుకోవలసినదిగా తెలుపుచున్నాము. మరియు ఇట్టి శిక్షణలో 2022-2024 విద్యాసంవత్సరమునకుగాను మహిళా ప్రాంగణం విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్న విషయము మీ అందరికీ విదితమే.కావున ఆసక్తి గల ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళా అభ్యర్థులు తమ యొక్క 10వ తరగతి ఇంటర్ మీడియట్ మార్కుల మెమోలు మరియు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు ఆధార్ కుల ధృవీకరణ పత్రము,) 2 పాస్పోర్ట్ పోటోలు ఉపయోగించి మరియు రూ.200/- రిజిస్ట్రేషన్ రుసుము డిడి ని వెబ్సైట్ నుండి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ సమర్పించగలరు. తదుపరి అప్లికేషన్ ప్రతిని మహిళా ప్రాంగణం దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం టేకులపల్లి, ఖమ్మం నందు ది.26.10.2024 సాయంత్రం గం? 5.00 లలోపు సమర్పించవలెను.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# రంగస్థలం తరవాత అంతటి సినిమా


## పొట్టేల్ మేవీపై దర్శకుడు సందీప్ వంగా



రంగంస్థలం చిత్రం తరవాత అంత మంచి కథతో వస్తున్న చిత్రం పొట్టేల్ అని ప్రముఖ దర్శకుడు  సందీప్ రెడ్డి వంగా అన్నారు. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో సాహిత్ మోతుక్కూరి రూపొందించిన సినిమా 'పొట్టేల్' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం నిర్వహించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కథను తెరకెక్కిస్తున్నానంటూ సాహిత్ ఓ రోజు నాకు చెప్పాడు. అది వినగానే 'ఇది చిన్న కథ కాదు




పెద్దది' అని అనిపించింది. సినిమా చూశా. నాకు నచ్చింది. ఇలా ఉంటుందని నేను ఊహించలేదు. అందరూ చక్కగా నటించారు. మీకూ నచ్చుతుందని భావిస్తున్నా. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంతో సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. చిన్న సినిమాని ప్రోత్సహించండి అని సందీప్ రెడ్డి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో నటించిన వారంతా గర్వపడే చిత్రమిది. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండి  అని  నటి అనన్య నాగళ్ల పేర్కొన్నారు. తన కుమార్తెను చదివించాలనుకునే ఒక గొర్రెల కాపరి కథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఫస్ట్ కథ విన్నా.. ఓ చిన్న కథ చేసుకున్నానని చెప్పిండు. కథ విన్న తర్వాత తెలిసింది చిన్న కథ కాదు.. పెద్దది.. సినిమా చూశాచాలా బాగా నచ్చింది. రెండు పాటలు చాలా బాగా నచ్చాయి. ట్రైలర్ కూడా బాగుంది. అజయ్ మాత్రం భయపెట్టించి వదిలి పెట్టారు. నేను సినిమా చూసిన అని చెప్పట్లేదు. ఇంత బాగా చేస్తారని నేను ఊహించలేదు. ఎందుకంటే చిన్న సినిమా అన్నడు.. నాకు పెద్ద బ్జడెట్ కనిపించింది. ఎట్ల తీస్తడో అనుకున్న. అతన్ని నమ్మిన నిర్మాత సేఫ్ అని.. పెద్ద మనసుతో చేసిన చూసిన సినిమా ఇది. చూసిన అని డబ్బా కొట్టడం కాదు.. అందరికీ బాగా నచ్చుతుంది. ఇప్పుడున్న యువ దర్శకుల్లో ఇలా గ్రామానికి వెళ్లి సినిమా తీయడం ఈ మధ్య కాలంలో నేను చూడలేదు. అక్టోబర్ 25న మీ ముందుకొస్తుంది.. అందరూ చిన్న సినిమాను ప్రోత్సహించండని విజ్ఞప్తి చేశాడు. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# పొట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న  నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా?అన్న సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యానని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విషయం మా అమ్మను అడుగుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.




# 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ



కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.

టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది.

## సైబర్ నేరగాళ్లతో... ప్రజలు అప్రమత్తం

### కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ,ఎస్సై సత్యనారాయణ

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



కొడంగల్ మండల కేంద్రంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఫర్హీం బేగం వైఫ్ ఆఫ్ వసీం అను ఫిర్యాదిరాలు సైబర్ నేరానికి బారిన పడి ఆమె బ్యాంక్ అకౌంట్లో 90 వేల రూపాయలు ఇతరుల బ్యాంక్ అకౌంట్ కు వెళ్లడంతో ఆమె వెంటనే కొడంగల్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాది ఇవ్వడంతో వెంటనే కొడంగల్ పోలీస్ ఆమె ద్వారా ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ చేసి 1930 నంబర్ కు ఫిర్యాది చేయించి అట్టి డబ్బులు మొత్తం ఓల్డ్ అయ్యేలా చేయించి ఆ తర్వాత సైబర్ నేరానికి పాల్పడిన నెలలోపే కోర్టు ప్రాసెస్ చేసి మెజిస్ట్రేట్ ఆదేశానుసారం ఫిర్యాదురాలు కు 90 వేల రూపాయలు రిఫండ్ అయ్యే విధంగా చేయడం జరిగినది కావున కొడంగల్ పట్టణ గ్రామ ప్రజలకు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై శ్రీ సత్యనారాయణ. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడినచో సాధ్యమైనంత త్వరగా 12 గంటల లోపు 1930 ద్వారా సైబర్ కంప్లైంట్ తో స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అతి త్వరగా కోర్టు ప్రాసెస్ జరిపి మెజిస్ట్రేట్ ఆదేశానుసారం బాధితులకు వెంబడే రిఫండ్ అయ్యే విధంగా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఫోను ఇతరులకి ఇచ్చి మాట్లాడడం గానీ తమ ఏటీఎం రహస్య పిన్ నెంబర్స్ ఓటిపి నంబర్స్ ఇతరులకు ఇవ్వకూడదని మరియు కేవైసీ రుణమాఫీ చేయాలి మీ అడ్రస్సు అకౌంట్ నెంబరు ఇవ్వగలరని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడతారు. ఇట్టి వారితో అతి జాగ్రత్తగా ఉండి ఎలాంటి వివరాలు ఇవ్వకూడదు అని ప్రజలకు కొడంగల్ పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు.

## 37 క్వింటాళ్ల బియ్యం పట్టివేత




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు సుమారు 37 క్వింటాళ్ల (50కిలోల74 బస్తాల) పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున విలేఖరులకు బుధవారం తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డలోని భాగ్యనగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు పోలీస్ పెట్రోలింగ్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా త్రిపురారం మండలం రూపులతండాకు చెందిన పాతులోత్ బాలు మోటారుసైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళ్తున్నాడని పోలీసులు పట్టుకుని విచారించగా గత కొంత కాలం నుండి రామచంద్రగూడెంలో అతను ఒక రూంను అద్దెకు తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామచంద్రగూడెం, తాళ్లగడ్డ ప్రాంతంలో గల తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి సేకరించి, పీడీఎస్ బియ్యాన్ని తన మోటారు సైకిల్ పై తీసుకొని వెళ్లి గదిలో నిలువచేసి అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తూ అక్రమంగా డబ్బులూ సంపాదిస్తున్నడని తెలిపారూ. పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దర్ ఎస్కే జావేద్ సిబ్బందితో వచ్చి పంచనామ నిర్వహించి (74) బస్తాలను ఒక్కొకటి అందాజ 50 కేజీలు స్వాధీనపర్చుకున్నారు. అతనిపై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున తెలిపారు.

## మొక్కలు నాటేందుకు నర్సరీలు ఏర్పాటు చేయాలి ..ఎంపీడిఓ శర్మ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రతి గ్రామ పంచాయతీల నర్సరీలో 2025 సంవత్సరంలో మొక్కలు నాటుటకు నర్సరీలో గత సంవత్సరంలో మిగిలిన మొక్కలను కన్వర్షన్ చేయుటకు, కొత్తగా మొక్కలు పెంచుటకు నర్సరీని క్లియర్ చేయుటకు ఎర్రమట్టి? నల్లమట్టి? ఒండ్రుమట్టి, ఎరువు స్థానికంగా దొరికే విత్తనాలు సేకరించుకోవాలని స్థానిక ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీకి బోర్డు, క్యాటిల్ ట్రాప్, ఫెన్సింగ్, నీటి వసతి, వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పనికి వర్క్ సైట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో మురుగు కాలువల చివరన, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకుల దగ్గర, పబ్లిక్ నల్లాలు, బోరింగుల దగ్గర కమ్యూనిటీ సోక్ పిట్స్ తవ్వించాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఆస్తులను సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ గ్రామసభలలో గుర్తించిన కొత్త పనులకు అంచనాలు సిద్ధం చేయుటకు టెక్నికల్ అసిస్టెంట్లను కోరారు. సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్లు పురుషోత్తం, రాజేశ్వరి, రేణుక, శ్రీనివాస్, బాలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో విఫలం..

### నిజాంపేట్ కార్పొరేషన్ వివిధ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు..

### ప్రజా సమస్యలను పరిష్కరించాలని భాజాపా డిమాండ్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





నిజాంపేట భాజాపా.అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏ సి జోత్స్న ని మరియు ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ సత్యనారాయణ ని కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే కార్పొరేషన్ పాలకమండలి పదవి ముగియనున్న సందర్భంలో ఇక్కడున్న పాలకమండలి ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ప్రస్తుత కమిషనర్ దీర్ఘకాల సెలవు పైన వెళ్లడం వంటి కారణాలతో కార్పొరేషన్ పరిధిలో అనేక సమస్యలు పరిష్కారం లేక పెండింగ్లో ఉన్నాయని,ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలోని రోడ్లు డ్రైనేజీల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నిజాంపేట మున్సిపల్ ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని పార్కింగ్ సదుపాయం లేకపోవడం ద్వారా వాహనదారులు రోడ్డుపైనే పార్కు చేయడం ద్వారా ట్రాఫిక్ జామ్ తో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రోడ్ ఆక్రమణ వెంటనే తొలగించాలని అలాగే శ్రీరాములకుంట పార్కు పార్కింగ్ స్థలంలో వెలిసిన షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు అలాగే గతంలో రేడియల్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే హామీని నిలబెట్టుకోలేకపోయారని గతంలో పనిచేసిన కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయ సహకారాలతోనే ఇక్కడ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని టౌన్ ప్లానింగ్ ఏసిపి దృష్టికి తీసుకెళ్లగా వారు ఫీల్డ్ విజిట్ చేసి అక్రమ కట్టడాలను వెంటనే తొలగిస్తామని తెలియజేశారు అలాగే వివిధ కాలనీలోని రోడ్లను వెంటనే మరమ్మతులు చేస్తామని నాణ్యత లేకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకుంటామని ఇంజనీరింగ్ విభాగం స్.ఇ తెలియజేశారని.పార్టీలు మరియు ప్రభుత్వాలు మారుతుంటాయని అధికారులు మాత్రం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల పైన దృష్టి పెట్టాలని సమస్యల పరిష్కారానికి స్థానికులంగా స్పందించిన ఇరువురి అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఇప్పటికైనా నిజంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి ఒక ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా పంపించినట్లయితే చాలా వరకు ప్రజా సమస్యలు తీరుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంతోష్ , మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు తో పాటుగా ఇతర భాజపా పాల్గొన్నారు..

## వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకులు పెంచేలా చర్యలు-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించారు.కమాండర్ జీపులో సుమారు 4 కిలోమీటర్ల మేర పరిధి గల వెలుగు మట్ల అర్బన్ పార్కులో ప్రయాణించి గోల్డెన్ ఓరియల్ టవర్ ఎక్కి పార్క్ చుట్టుపక్కల కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు పార్కుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారని ఎంత ఆదాయం సమకూరుతుంది, పార్క్ నిర్వహణకు అవుతున్న ఖర్చు మొదలగు వివరాలను జిల్లా అటవీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో ఉన్న సౌకర్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో యోగా షెడ్ పిల్లల ఆట స్థలం రాశీ, కార్తిక నక్షత్ర వనం, ఓపెన్ జిమ్, ల్యాండ్ స్కేప్ గార్డెన్, బటర్ ఫ్లై గార్డెన్, పాండ్, సైక్లింగ్ షెడ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, వాచ్ టవర్ లను సరిగ్గా వినియోగిస్తూ సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను ప్రభుత్వ పాఠశాలల పిల్లలు సందర్శించి ఆహ్లాదంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి పెంచాలని అన్నారు. బస్ స్టాప్ నుంచి వెలుగు మట్ల అర్బన్ పార్క్ వరకు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ఎఫ్డిఓవి మంజుల ఎఫ్ఆర్ఓజి నాగేశ్వర్ రావు ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎఫ్.ఆర్.ఓ. పి. శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు గస్తీ ఇరు దేశాల మధ్య ముందడుగు

### బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా చర్చలు

### జిన్పింగ్తో ప్రధాని మోడీ చర్చలు

**మాస్కో, అక్షిత ప్రతినిధి :**

రష్యాలోని కజన్లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమావేశం అవుతున్నాం. భారత్-చైనా సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యమని విశ్వసిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మోదీ-జిన్పింగ్లు అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వీరి భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అనంతపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (52) బుధవారం ఉదయం మరణించాడు. గతవారం కోదాడ జడ్చర్ల రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయాల పాలైన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి, అనంతరం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతి పట్ల తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, ఐ జే యూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి, జర్నలిస్టులు కె.నాగయ్య, కె. హమీదుద్దిన్, ఎండీ.అస్లం, ఎస్కే అయూబ్, వెంకన్న, మంద సైదులు, ఉప్పుతల్ల మహేష్, మాజీ జడ్పీటీసి దోసపాటి శ్రీనివాస్, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మద్రి ఇలియాస్, భాస్కర్ లున్నారు.

## మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మార్వో కు వినతి

చేర్యాల అక్టోబర్ 23 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అధికారులతో మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు చెందిన తాము కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి గ్రామ శివారులో ఉన్న 29 జూన్ 2006 లో ఎర్రగుంట, నాగుల కుంట పలు సర్వే నంబర్ లల్లో నీటిలో మేము చేపల పెంపకం చేసుకొని జీవనోపాధి పొందుతున్నామని ఈ సంవత్సరం కూడా చేపపిల్లలను వేశామన్నారు. ఈ క్రమంలో వేచరేణి గ్రామ పెద్దలు ఆ కట్టను జేసిబీతో కూల్చేస్తున్నారని తెలిపారు. అక్రమంగా నిర్మాణము కూల్చివేయడం వలన తాము జీవనోపాధి కొల్పాయే పరితి ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఎర్రకుంట, నాగుల కుంటలో మా ఊరి పెద్దలు వ్యవహరిస్తున్న తీరుపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్ లో కూడా మిగిత తుమ్మలకుంట, అబ్బాయికుంట, కోండాయి చెరువు , తాళ్ళకుంటలలో పలు సర్వే నంబర్ లలో సర్వేలు నిర్వహించి భవిష్యతులో ఎవరూ కూడా ఇలాంటి ప్రయత్నం చేయకుండా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.



## పాక్‌తో సయోధ్యకు కృషి చేయాల్సిందే

### కాశ్మీర్ శాంతికి అదే మార్గం

### మళ్లీ పాతపాట పాడిన మెహబూబా ముఫ్తీ

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, రక్తపాతంపై పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ పాత పల్లవే అందుకున్నారు. ఉగ్రవాదం, రక్తపాతానికి తెరపడాలంటే భారత్, పాక్ మధ్య సయోధ్య ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అక్టోబర్ 20న గందేర్‌బల్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ షానవాజ్ దర్ నివాసానికి మెహబూబా ముఫ్తీ బుధవారంనాడు వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ, ఇరుదేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుపోయారని అన్నారు. రెండు దేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. వారి ప్రాణాలు, ఆస్తులు, ప్రతీదీ కోల్పోతూ బాధితులుగా మారుతున్నారు. మన పేద కార్మికులు సైతం బాధితులవుతున్నారు. డాక్టర్ షానవాజ్ కూడా ఈ తరహా బాధితుడే' అని మెహబూబా ముఫ్తీ అన్నారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేసినట్టుగానే ఇరుదేశాలు కలిసి కూర్చుని సయోధ్య సాధించడం ఒక్కటే మార్గమని, అలాకాకుంటే ఇలాంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని మాజీ సీఎం అన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగినంత కాలం జమ్మూకశ్మీర్ ప్రజలు బాధితులుగానే మిగిలిపోతారన్నారు. ముఫ్తీ మాత్రమే కాదు...జమ్మూకశ్మీర్‌లోని ప్రతి ఒక్కరూ ఈ యుద్ధానికి తెరపడాలని కోరుకుంటున్నారని అన్నారు. రెండు దేశాలు మాట్లాడుకుని జమ్మూకశ్మీర్‌ను రక్తపాతం చెర నుంచి విడిపించాలని సూచించారు. దీనికి ముందు, డాక్టర్ షానవాజ్ దర్ కుటుంబ సభ్యులను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పరామర్శించారు. గందేర్‌బల్‌లోని టన్నెల్ నిర్మాల కార్మికులపై గత ఆదివారంనాడు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో నలుగురు, డాక్టర్ షానవాజ్ తీవ్రమైన గాయాలతో చికిత్సపొందుతూ మరణించారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## కష్టపడితే సక్సెస్ తథ్యం




వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 24 అక్టోబర్ 2024 | పేజీలు : 8


# తక్కువ ధరకు పత్తిని అమ్ముకోవద్దు

## కలెక్టర్ నారాయణ రెడ్డి

పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదని  జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కోరారు.బుధవారం ఆయన  నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి లో ఉన్న వరలక్ష్మి కాటన్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు



వార్త 2లో



## ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

వార్త 8లో



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి

వార్త 8లో

## పరిశ్రమ నిర్మించొద్దు మా భవిష్యత్తు ఆగం చేయొద్దు




వార్త 3లో

## కుల అంతరాలు లేని సమాజంకై ముందుకు

### ఎంఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్



వార్త 2లో



## ఎం జె పి హై స్కూల్‌లో బాలికల ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్

వార్త 8లో

# తక్కువ ధరకు పత్తిని అమ్ముకోవద్దు

## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కోరారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి లో ఉన్న వరలక్ష్మి కాటన్



మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు .ఇప్పటివరకు కాటన్ మిల్ కు వచ్చిన పత్తి, ప్రస్తుతం మిల్లులో ఉన్న పత్తి, తేమశాతం తనిఖీ చేశారు. మిల్లుకు పత్తి తెచ్చిన రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు.పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం భారత పత్తి సంస్థ ద్వారా ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- వచ్చే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ, మార్కెటింగ్ ,సీసీఐ, అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు సుమారు అయిదారు నెలలు కష్టపడి పత్తి పంటను పండిస్తారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందేందుకు పత్తి రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. నల్గొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టి తేమశాతం 12 కు మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అలాగే పత్తి నాణ్యతతో ఉండాలని, రంగు మారకుండా, వర్షానికి తడవకుండా చూడాలని, పత్తిని రైతులు లూజుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .12 శాతానికి మించి తేమ ఉన్నట్లయితే మద్దతు ధర రాదని, అందువలన రైతులు పత్తిని పొలం నుంచి తెంపిన తర్వాత నేరుగా కాటన్ మిల్లులకు తీసుకురాకుండా ఆరబెట్టి తీసుకురావాలని చెప్పారు.ఈ విషయంపై మార్కెటింగ్ ,వ్యవసాయ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు . ప్రస్తుతం వర్షాలు ఉన్నందున పత్తిని ఆరపెట్టడం ఇబ్బంది అనిపించినప్పటికీ, ఈనెల 26 వరకే వర్షాలు ఉన్నాయని, ఆ తర్వాత లేవని అందువల్ల పత్తిని ఆరబెట్టి తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు. ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు పత్తి రైతులకు మీడియా ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని , పత్తి రైతులు మద్దతు ధర పొందేందుకు పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై ఒకటికి రెండుసార్లు తెలియజేయాలని చెప్పారు. ఏనుగులదోనికి చెందిన రైతు ధనుంజయ్ తాను 20 క్వింటాళ్ల పత్తిని తీసుకురావడం జరిగిందని, ప్రతిరోజు వర్షం కురుస్తున్నందున తేమ



ఎక్కువగా ఉన్నందున పత్తిని ఆరబెట్టేందుకు అవకాశం లేనందున కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెటింగ్, వ్యవసాయ, సీసీఐ, రెవెన్యూ అధికారులందరూ రైతులకు మద్దతు ధర వచ్చేందుకే పని చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చౌడంపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న ధాన్యం రాశులను పరిశీలించడమే కాకుండా, తేమశాతాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎప్పుడొచ్చారని ?ఎన్ని క్వింటాళ్ళు తెచ్చారని ?అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 వరకు వర్షాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు లేనప్పుడు వరి ధాన్యాన్ని ఆరబెట్టి వెంటనే అమ్మాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి సరఫరా చేసిన గన్ని బ్యాగులు, తూకం కొలిచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, లారీలు తదితర వివరాలన్నీ ఆరా తీశారు .వర్షానికి ధాన్యం తడవకుండా ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం కొనుగోలుకు వచ్చిన కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు..కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ సిపిఓ కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, వరలక్ష్మి కాటన్ మిల్లు యాజమానులు శ్రీధర్ రెడ్డి, కల్పన,ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# కుల అంతరాలు లేని సమాజంకై ముందుకు

## ఎంఎన్ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు.బుధవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బి.సి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది.ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని, సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు.వివాహ బంధాలను కులంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు.మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కుల వ్యవస్థే ఈ దేశంలో పెద్ద జబ్బును సృష్టించిందన్నారు.ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై ఆధిపత్య వర్గాల వారి దాడులు పెరిగిపోతున్నాయని అలాంటి వారికి రక్షణ కల్పించడంలో పాలనా వ్యవస్థలు వైఫల్యం చెందుతున్నాయన్నారు. ఈ సమాజంలో ఉన్న కులం, అంతరాలను, చాదస్థాలను చంపడానికి ఆదర్శ వివాహం చేసుకున్న జంట తమ ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు.ఈ దేశంలో ఎంతోమంది ఆదర్శమూర్తులు తమ పిల్లలకు కులాంతర వివాహాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. శాస్త్రీయమైన ఆలోచన విధానాల ద్వారానే సమాజంలో మార్పు తథ్యమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణ గురు లాంటి మహనీయులు అంతరాలు లేని సమాజాన్ని ఆకాంక్షించారని ఆ వైపుగా నడుచుకోవాలని వారన్నారు.ప్రభుత్వం కూడా ఇలాంటి ఆదర్శ వివాహాలు చేయడానికి వేదికలు ఏర్పాటు చేయాలని వారి విజ్ఞప్తి చేశారు.యువత కూడా నిరాడంబర పెళ్లిలు చేసుకోవాలని అంగు ఆర్భాటాలకు పోవద్దని సూచించారు. తల్లిదండ్రులు పరువు హత్యలు చేయకుండా పిల్లల ఇష్టాలను పరిశీలించి కులాంతర వివాహాలు చేయాలన్నారు. యువత ప్రేమ ఆకర్షణలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ఆదర్శంగా ఉండేవిధంగా వివాహాలు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొర్ర సుధాకర్, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి రిటైర్డ్ ఎంప్లాయి దున్నా యాదగిరి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్,ఏ.ఈ చిట్యాల రాజు,పి.డి.ఎస్.యు పూర్వ అధ్యక్షులు ఇందూరి సాగర్, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము లక్ష్మీనారాయణ, తెలంగాణ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్, గాదె నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి యాచారం పాండు ?? ఈనెల 29న హలో మాదిగ చలో తుక్కుగూడ

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు హలో మాదిగ చలో తుక్కుగూడ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కందుకూరు మండల ఇన్చార్జి యాచారం పాండు కోరారు. ఆయన బుధవారం కందుకూరులో మాట్లాడుతూ.. ఈనెల 29న తుక్కుగూడలో మధ్యాహ్నం జరగనున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగ నిరుద్యోగులకు చేసిన మోసానికి నిరసనగా మహాసభ జరగనుందని అన్నారు. మహాసభలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎమ్మెస్ఎఫ్, వీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ ఉద్యోగులు, నిరుద్యోగులతో పాటు కందుకూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# పరిశ్రమ నిర్మించొద్దు

# మా భవిష్యత్తు ఆగం చేయొద్దు

- ఆందోళనల మధ్య అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణ
- మండల ప్రజలందరూ ఏకాభిప్రాయంతో నిరాకరణ
- సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించొద్దని దుకాణాలు బంద్
- అంబుజా గో బ్యాక్ అంటూ నినాదాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం అదొదంటూన్న ప్రజలు
- ప్రాణాలు తీసే సిమెంట్ పరిశ్రమ మాకొద్దు
- పరిశ్రమ నిర్మించొద్దు మా భవిష్యత్తు ఆగం చేయొద్దు
- కాలుష్య కొరల్లో మా బ్రతుకులు ఛిద్రం చేయొద్దు
- ఊర్లను వాళ్ళకాడులుగా మార్చే అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పి మా ప్రాణాలు తీయొద్దు
- సబ్ కోర్టు నిర్మాణం చేసే వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ చేపటొద్దు
- జెసి కాన్వాయిని అడ్డుకున్న ప్రజలు








యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పై బుధవారం జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ఆందోళనలు, నిరసనల మధ్య ముగిసింది.అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అధ్యక్షత వహించగా కాలుష్య నియంత్రణ మండలి ఉమ్మడి జిల్లా అధికారి సంగీత హాజరయ్యారు.అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.అంబుజా గో బ్యాక్, అంబుజా వద్దురా..రామన్నపేట ముద్దురా.. అంటూ రామన్నపేట, సిరిపురం, కొమ్మాయిగూడెం గ్రామాలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల యువకులు ,రైతులు, చేతి వృత్తి దారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. మొదట ప్రజాభిప్రాయ సేకరణ ప్రాంగణం వద్ద నల్ల దుస్తువులు, ప్లే కార్డ్స్ పట్టుకొని ధర్నా చేపట్టారు.జాయింట్ కలెక్టర్ ధర్నా వద్దకు చేరుకొని మీ అభిప్రాయాలను సభ ప్రాంగణంలో తెలియజేయాలని తెలుపడంతో ధర్నా విరమింపజేసి ఒక్కొ క్కరుగా వెళ్ళి రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని ముక్తక ంఠంతో తమ అభిప్రాయా లను వ్యక్తం చేశారు.సమావేశం పూర్తి అయ్యేంతవరకు అంబుజా గోబ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. డ్రైపోర్ట్ పేరుతో రైతులను మోసం చేసి 350 ఎకరాల పచ్చని వ్యవసాయ భూ ములు కొనుగోలు చేశారని ఇప్పుడు కాలుష్య ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిరసన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.కాలుష్య కారక సిమెంట్ ప్యాక్టరీని ఏర్పాటు చేస్తే చేతి,కుల వృత్తులు,వ్యవసాయం తదితర పనులు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## సబ్ కోర్టు నిర్మాణం చేసే వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ చేపట్టొద్దు

ఇటీవల సబ్ కోర్టు మంజూరైనదని పరిశ్రమ అతిసమీపంలోనే కోర్టుకు కేటాయి ంచిన భూమి ఉన్నదని త్వరలోనే కోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు బార్ అసోసియేషన్ న్యాయవాదులు జెసి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వివిధ మండలాల నుండి వచ్చే కక్షిదారులకు తీవ్ర ఇబ్బంది కలిగే అవకాశం ఉందని అందుకు ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వకూడదని కోరారు. అవసరమైతే ఈ విషయంపై హైకోర్టులో పిటిషన్ వేయనున్నట్లు తెలిపారు.

## వేదిక ముందు అఖిలపక్షాల ధర్నా

ప్రజాభిప్రాయ సేకరణ కంటే ముందు వేదిక వద్ద అఖిలపక్ష నాయకులు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డ్స్ చేత భూని అంబుజా గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.దీంతో సభ ప్రాంగణమంతా మారుమోగడంతో గందరగోళంగా మారింది. నిరసన సభకు వివిధ గ్రామాల నుండి స్వచ్ఛందంగా ట్రాక్టర్ల పై మహిళలు, ద్విచక్ర వాహనాలపై యువకులు, రైతులు సుమారుగా 3వేల మంది హాజరయ్యారు.ఈ మేరకు అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ ఆందోళనకారుల వద్దకు చేరుకొని ఈ సభలో ప్రజల అభిప్రాయం తీసుకుం టామని, అందరి ఆమోదం మేరకే ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతిస్తామని చెప్పడంతో నిరసనను నిలిపివేశారు.ప్రాంగణంలో అం బుజా ఫ్యాక్టరీ వారు మంచి నీరు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికిని మా పిల్లల భవిష్యత్తు నాశనం చేసే ఈ ఫ్యాక్టరీ కనీస నీరు కూడా తాగమని నిరసన తెలిపి వెనుతిరిగి వెళ్ళారు.

## జెసి కాన్వాయిని అడ్డుకున్న ప్రజలు

ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన సభలో ప్రజలంతా ముక్తకంఠంతో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని అభిప్రాయం తెలిపారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన జెసి తమ అభిప్రాయం ప్రకటించకుండా వేదిక నుండి వెళ్తుండగా ప్రజలు జెసి కాన్వాయిని అడ్డగించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల ఎంఎల్సి కోటిరెడ్డి,చౌటుప్పల్ ఏసిపి పి.మహేందర్ రెడ్డి, తహశీల్దార్ లాల్ బహదూర్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య,అఖిలపక్ష పార్టీల నాయకులు ఎండి జహంగీర్,మేక అశోక్ రెడ్డి,సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కల్లూరి మల్లేశం,జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్,గంగుల రాజిరెడ్డి, నంద్యాల బిక్షంరెడ్డి,జెల్లెల పెంటయ్య, ఉట్కూరి నర్సింహ్మా,ఎండి రేహాన్, మందడి రవీందర్ రెడ్డి,మారేపల్లి మల్లారెడ్డి, వనం చంద్రశేఖర్,గోదాసు శిరీష, గాదె శోభారాణి,గుత్త నర్సిరెడ్డి,కడారి స్వామి యాదవ్,వేమవరపు సుధీర్ బాబు, రాపోలు నర్సింహ్మా,మందడి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశ్,కందుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3న ఉద్యోగుల సమారాధనను విజయవంతం చేయండి

## -జెఏసి నాయకుల పిలుపు
## -ఉద్యోగులతో పాటు విలేఖరులూ ఆహ్వానితులే

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నవంబర్ 3న ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజిఇ జెఏసి నాయకులు ఆహ్వాన కమిటీ నాయకులు కోరారు. బుధవారం టిఎన్జిఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సకల ఉద్యోగుల సమారాధన వనసమారాధన కు సంబంధించిన గోడపత్రిక కరపత్రిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమాలతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి సుమారు కనీసం 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నామని అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న టిఎన్జిఓస్ టీ జీ వో స్ సంఘాల నాయకులతో పాటు వివిధ ఉపాధ్యాయ సెర్ప్ కాంట్రాక్టు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని వివరించారు. ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్, ఉన్నతాధికారుల వరకు సమారాధనలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు.

### ప్రతీఒక్కరికీ చేరేలా చర్యలు

జిల్లాలో ప్రతీ ఒక్కరికీ సమాచారం చేరేలా తగిన ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇందుకు గానూ ప్రతీ మండలం గ్రామ స్థాయి వరకు గోడపత్రికలు, కరపత్రాలు చేరేలా చర్యలు తీసుకున్నట్టు వివరించారు.

### ఇంచార్జీల నియామకం.

సమారాధన జరిగే ప్రదేశంలో ఎక్కడా లోపం జరగకుండా ఉండేలా అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం పార్కింగ్ భోజనాలు అతిథులకు వసతి సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్ పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టు అయన వివరించారు.

### దిగ్గజాల రాక...

సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే వనసమారాధనకు వచ్చి ఉద్యోగ కుటుంబాలను ఆశీర్వదించేందుకు గాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి జిల్లా కార్పొరేషన్ చైర్మన్ లు హాజరావుతున్నారని వివరించారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు టి ఎన్ జి ఓస్ నాయకులు కొణిదెన శ్రీనివాస్,టి జి ఓస్ నాయకులు కాస్తాల సత్యనారాయణ, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ రెడ్డిజమ్మి ఎస్ జయపాల్ గుంటుపల్లి శ్రీనివాస్ ఎం వేలాద్రి ప్రముఖులు వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్ జె ఏ సి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు వై వెంకటేశ్వరరావు నాగేశ్వరరావు కె కృష్ణారావు విజయ్ వాసిరెడ్డి శ్రీనివాసరావు కోప్పిసెశెట్టి సురేష్, నాగమల్లేశ్వరరావు పమ్మి వెంకటేశ్వరరావు వీరాస్వామి నాగేశ్వరావుజి యాదగిరి మల్లెల రవీంద్రబాబు ఎం రాజేష్ కొమరగిరి దుర్గాప్రసాద్ చందాకాని రమణ యాదవ్ ఆంజనేయులు శ్రీధర్ సింగ్ బుసా చంద్రశేఖర్ గంగవరపు బాలకృష్ణ వల్లపు వెంకన్న ఎర్రా రమేష్ పి ఎం వీరన్న బి అవినాష్ జె శ్రీను సి హెచ్ కృష్ణ కొప్పుల దిలీప్ రుక్మారావు గుర్రం శ్రీనివాసరావు ఏలూరి కొనార్ తాళ్లూరి శ్రీకాంత్ సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు పెద్దినేని రాధాకృష్ణ రవిచంద్ర సత్యనారాయణ బిక్కునాయక్ వెంకటేశ్వర్లు వేణు లలిత కుమారి వీణా కుమారి సుమమాలిని ప్రమీల, వేణు లలిత కుమారి అంజమ్మ మన్మధరావు ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.






# మైనర్ బాలిక పై అత్యాచార యత్నానికి పాల్పడ్డ ఇన్స్పెక్టర్ పై పోఖ్సో చట్టం నమోదు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

చట్టాన్ని ప్రజల శాంతి భద్రతలు మాన,ప్రా కాపాడే ఓ ఘనుడు మైనర్ బాలికపై పోలీస్ ఇన్స్పెక్టర్ అత్యాచారయత్నం చేసినట్లు కేసు నమోదుహనుమకొండ వడ్డేపల్లి లో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై అత్యాచా రయత్నం చేసిన కాజీపేట సీఐ రవికుమార్. సీఐ చెర నుంచి తప్పించుకుని తల్లిదండ్రులకు విషయం చెప్పిన బాధిత బాలిక. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో సీఐపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు.


# సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ సి నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని బీసీ కమిషన్ కార్యాలయం నుండి బిసి కమిషనర్ సభ్య కార్యదర్శి శ్రీమతి బాలమాయ దేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయము నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... ఇది అన్ని వర్గాలకు చెందిన సర్వే అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ రెండవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ కలెక్టరేట్లో పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు పాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు



ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాలలో సామాజిక ఆర్థిక రాజకీయ విశ్లేషణ సర్వే పై అవగాహన పరచాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...జనగామ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ను సమగ్రంగా పూరించి 5 సెట్లనుహన్మకొండ కలెక్టరేట్ లో నవంబర్ రెండవ తేదీ న సమావేశం ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బి.సి.కమిషన్ కు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు విజయోస్తు...!

**పదిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం...**
**పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా ను మొదటి స్థానంలో నిలబెట్టాలి...**
**10/10 సాధించేందుకు విద్యార్థులు కష్ట పడాలి...**
**ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకోవాలి...**
**చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి...**
**ఎన్ ఏ ఎస్ పరీక్ష కు విద్యార్థులను సన్నద్ధం చేయండి...**
**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా...!!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత ఫలితాలు వచ్చేలా అలాగే జాతీయ సాధన సర్వే లో జిల్లా కి మంచి ర్యాంక్ వచ్చేందుకు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఒరియేంటేషన్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.గత విద్య సంవత్సరానికి సంబందించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి.... ఆయా పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించటానికి... ఉపాధ్యాయులు
ఎలాంటి ప్రణాళిక తో ముందుకు వెళ్ళారో ముందుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆ తరువాత కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ...ఈ విద్య సంవత్సరంకు సంబందించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని అన్ని రకాల విద్యాసంస్థల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విజయోస్తు కార్యక్రమం ను రూపకల్పన చేశామని.. దీని ద్వారా ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయులు ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.ఆ దిశగా హెచ్ఎంలు, ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెల మొదటి తారీఖు నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరగాలన్నారు.డిసెంబర్ నెల చివరి వరకు పదవ తరగతి సిలబస్ అయిపోవాలన్నారు. అభ్యాస దీపిక పుస్తకం లో ఉన్న ప్రశ్నల పైన ప్రతీ శనివారం స్లిప్ టెస్ట్ లు అలాగే గత 5 సంవత్సరాల పరీక్ష పేపర్ ల మీద విద్యార్థులకు ఫిబ్రవరి వరకు టెస్ట్ లు పెట్టాలన్నారు.డిసెంబర్ 10 నుండి మోటివేషన్ తరగతులు నిర్వహించాలన్నారు. అనారోగ్య సమస్య ల వల్ల గైర్హాజరు అయ్యే విద్యార్థులపేరెంట్స్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. మానటరింగ్ చేయాలన్నారు.వెనుకబడిన విద్యార్థులను ఆ స్కూల్ లో ఉన్న టీచర్లకు ఇద్దరు,ముగ్గురు విద్యార్థుల చొప్పున అప్పజెప్పి... ఆయా విద్యార్థులు స్కూల్ వస్తున్నారా.. లేదా... వారు ఏ సబ్జెక్ట్ లో వీక్ ఉన్నారు...తదితర అంశాల మీద టీచర్ లు అవగాహన తెచ్చుకొని..పరీక్షల సమయం వరకు ఆయా విద్యార్థులు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలన్నారు.పరీక్షల్లో అన్ని సమాధానాలు కరెక్ట్ గా రాసినప్పటికి హ్యాండ్ రైటింగ్ సరిగ్గా లేక మార్కులు తగ్గుతున్నాయని.. అలాంటి విద్యార్థులహ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్ అయ్యేలా టీచర్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.చదువు తో పాటు ప్రతీ విద్యార్థి కి మంచి పౌష్టికహారం అందేలా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎన్ ఏ ఎస్ పరీక్ష గురించి మాట్లాడుతూ....( ఎన్ ఏ ఎస్) జాతీయ సాధనా సర్వే డిసెంబర్ 4 న దేశవ్యాప్తంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు ఏక కాలం లో జరిగే పరీక్షలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపించేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.నెల రోజుల పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను బాగా ప్రిపేర్ చేయాలన్నారు.భోధన తో పాటు విద్యార్థుల అటెండెన్స్ మీద దృష్టి పెట్టి 3,6,9 తరగతి విద్యార్థులందరు పరీక్ష రాసే విధంగా రెగ్యులర్ గా స్కూల్ కి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు మాథ్స్ లో పేర్కొన్న సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయలన్నారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన అభ్యసన సామాగ్రిని తరగతి గదిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందన్నారు.ఇప్పటివరకు జిల్లాస్థాయిలో 3 ప్రాక్టీస్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగిందని... నవంబర్ 8, నవంబర్ 21 తేదీలలో మరో రెండు పరీక్షలు నిర్వహిస్తామని...ఈ పరీక్షల్లో 80% పైగా విద్యార్థులు ఆ తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించే విధంగా తరగతి గది బోధన చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటి వరకు జరిగిన మాక్ టెస్ట్ ల్లో విద్యార్థుల పురోగతి బాగుందన్నారు... ఇదే స్ఫూర్తి తో డిసెంబర్ లో జరిగే ఫైనల్ పరీక్ష బాగా రాసేలా చూడాలన్నారు.
నవంబర్ నెలలో నిర్వహించే కాంప్లెక్స్ మీటింగ్ లలో పాఠశాల వారీగా విద్యార్థుల ప్రగతి ఏ రకంగా ఉందో సమీక్ష చేసి... ఎక్కడెక్కడ విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక బోధన చేసి ఆ సామర్థ్యం సాధించే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు.జాతీయ సాధన సర్వేలో అందరు విద్యార్థులు పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందన్నారు.ఈ కార్యక్రమం లో డీఈవో కె.రాము,అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ కె. రవికుమార్,జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ జి.చంద్ర భాను, ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.రాజు,క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, బాలికా విద్య కోఆర్డినేటర్-గౌసియా, డి సి ఈ బి అసిస్టెంట్ సెక్రటరీ-ఎం.రామరాజు,అన్ని మండలాల ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థ ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# అబ్బిరెడ్డిగూడెంలో కోతుల పట్టివేత



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో కోతలను పట్టించడం జరిగింది. బుధవారం రోజు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన కోతులను పట్టే మనుషుల (మంకీ క్యాచర్) సహాయంతో బోనులను ఏర్పాటు చేసి సుమారు 500 కోతులను బంధించడం జరిగింది. గత పక్షం రోజుల నుండి గ్రామంలో కోతుల బారిన పడి 20 మందికి పైన గాయపడ్డారు.



గ్రామస్తులంతా కలిసికట్టుగా కోతలను పట్టే వ్యక్తి 9666083727 కి కాల్ చేసి, నెల్లూరు నుండి పిలిపించి కోతులను పట్టించడం జరిగింది. ఈ బంధించిన కోతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందని మంకీ క్యాచర్ వివరించినాడు. ఏది ఏమైతే నేమి గ్రామంలోని ప్రజలు కోతుల బారిన పడకుండా ఉపశమనం కలిగిందని సంతోషిస్తున్నారు.

# “నమస్తే” కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: బల్దియా అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్ల నమస్తే నేషనల్ ఆక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్) కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని ఇందుకోసం డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు నమస్తే పోర్టల్ లో తమ పూర్తి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తద్వారా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఆయుష్మాన్ కార్డులను పొందడానికి అర్హులవుతారని సిబ్బంది స్వీయ రక్షణ కు పి పి ఈ కిట్లను కూడా అందజేయడం జరుగుతుందని కార్పొరేషన్ నుండి ఇప్పటికే పలు సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు మల వ్యర్థాల సేకరణ కు అనుమతించడం జరిగిందని, ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 11420 అందుబాటులోకి తెచ్చామని, సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు




ఇట్టి నంబర్ పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహించాలని, ఇట్టి పోర్టల్ లో నమోదు అయిన సిబ్బందికి సెప్టిక్ ట్యాంక్ కొనుగోలు చేసే క్రమం లో రూ.5 లక్షల వరకు సబ్సిడి లభిస్తుందని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఆస్కీ ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు నరేందర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# దొడ్డా మోహన్ రావు ను సన్మానించిన పెద్ది దంపతులు

### గొప్ప మనసుతో మానవతా హృదయం కలిగినదొడ్డా మోహన్ రావు



**అక్షిత న్యూస్ నెక్కొండ**

నర్సంపేటలో విద్యా, వైద్యాన్ని అభివృద్ధి చేయాలనేఆలోచన మేరకు గొప్ప మనసుతో మానవతా హృదయంతో తన పుట్టిన స్థలంని నర్సంపేట చుట్టుపక్కల పల్లె ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయం అందించడానికి నిర్మించిన మెడికల్ కళాశాల మరియు జిల్లా హాస్పటల్ గ ఉన్న స్థలాన్ని దాతగా అందించిన దొడ్డ మోహన్ రావును తన స్వగృహంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించి,మెడికల్ కళాశాల చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం పెద్ది దంపతులు మాట్లాడుతూ నర్సంపేట లాంటి మారుమూల ప్రాంతంలో కూడా మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం. స్థానిక పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించడం కోసం మా ఆలోచనలను గౌరవించి తన దాతృత్వాన్ని చాటుకొని నేడు ఒక జాతీయ స్థాయి కళాశాల జిల్లా హాస్పటల్ నిర్మాణానికి సహకరించిన దొడ్డమోహన్ సేవలు ఎప్పుడు చిరస్మరణీయంగా నర్సంపేట నియోజకవర్గం చరిత్రలో నిలిచి ఉంటాయని కొనియాడారు.

# సీఎం ,మంత్రి పై మాట్లాడే నైతిక హక్కు లేదు

### మాజీ ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నేర్పిన బాష అదేనా

### మాజీ ఎమ్మెల్యే భాషను మార్చుకోకపోతే ప్రజలు బుద్ధి చెబుతారు

### కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ బుధవారం ఓ



ప్రకటనలో వెల్లడించారు..మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతున్న భాషను సరి చేసుకోవాలని లేకపోతే ప్రజలు నల్లగొండ జిల్లాలో తిరగనివ్వరని ప్రజాస్వామిక బద్ధంగా 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి నియోజకవర్గం లో భారీ ఓటమి చవిచూసిన గాదరి కిషోర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడని ఆయన భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పై ఆయన చేసే వ్యాఖ్యల ముందు ఆయన స్థాయి ఏంటో ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఆయన వ్యవహారం ప్రజలకు అంతా తెలుసని దొంగ నోట్ల వ్యవహారం, భూ ఆక్రమణలు అనేకమైన పలు అప్రజాస్వామికమైన విధానాలలో ఆయన కీలకంగా వ్యవహరించడంతోపాటు అనేక అక్రమాలకు తుంగతుర్తి నియోజకవర్గం లో కేరాఫ్ అడ్రస్ గాదరి కిషోర్ కుమార్ మారారని అందుకు ప్రజలు 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఇంటికాడ కూర్చోబెట్టేందుకు ప్రజలు తీర్పు ఇచ్చారని అది మరచిపోతే ఎలా అని అన్నారు.

# కుడికాల కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు ను తెలిపినటిపిసిసి సభ్యులు

**అక్షిత న్యూస్ నెక్కొండ**

నెక్కొండ పట్టణానికి చెందిన సాక్షి విలేకరి కుడికాల సుధాకర్ ఆహ్వానం మేరకు వారి గృహప్రవేశానికి వెళ్ళిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కుడికాల కుటుంబానికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు వారి వెంట,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు,మెట్టు నరసింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,ఎండి అన్వర్ పాషా, గుంటుపల్లి ప్రభాకర్ రావు, మూసిన శ్రీనివాస్, ఆంధ్ర ప్రభ విలేకరి రాజు ఉన్నారు.



# రక్త దాత చంద్రమౌళినీ అభినందించిన ఏసీపీ నంది రాం నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ఐ , ఎం, ఏ హాలులో జరిగినటువంటి రక్తదాన శిబిరానికి విశేష స్పందన కనబరిచి అధిక సంఖ్యలో రక్తదానం చేసిన అందరికీ వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దేశయిపేటకు చెందిన మానవ హక్కుల సంఘం నేత కాలువల చంద్రమౌళి చేసిన రక్తదానం సందర్భంగా ఏసిపి ప్రశంసా పత్రం ఇచ్చి అభినందించారు ఈ సందర్భంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణం దానం చేయడంతో సమానమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది స్వచ్ఛంధ రక్త దాతలు పాల్గొన్నారు.



# యాచారం పిఏసిఎస్ ను అకస్మాతుగా తనిఖీ చేసిన టి ఎస్ సి ఏ బి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య







ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి

:యాచారం మండల కేంద్రంలో లోని యాచారం పిఏసిఎస్ ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య బుధవారం రోజు అకస్మాతుగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగాఆయన యాచారం పి ఏ సి ఎస్ ను నూతనంగా నిర్మించిన గోడౌన్ బిల్డింగ్ ను సందర్శించి, పిఏ సి ఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి ని సొసైటీ పనితిరు, సొసైటీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసు కోవడం జరిగింది. నూతన రైతు రుణాలు (క్రాప లోన్ ) మంజూరు చేయాలనీ రాజేందర్ రెడ్డి కి సూచించారు. ఈ సమావేశం లో తుర్కయంజాల్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, లక్ష్మ రెడ్డి, యాచారం సీఈఓ ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి



జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదవని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు. గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అర్థం పర్థం లేని వాదనను బీజేపీ చేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మద్యంతర ఎన్నిక నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘున కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2029 నుంచి ఒకే దేశం– ఒకేఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్న బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉందన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅమీనా, ప్రమీల, సుజాత, నిమ్మల సైదులు, ఎల్లమ్మ, పెంటమ్మ, రమణ, అరవింద్, కలమ్మ, రత్నం, అజీమా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

## బి ఆర్ ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి

మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లపై బుల్డోజర్ ఎక్కించి చంపుతాను అని బెదిరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి అని గరిడేపల్లి ఎస్ ఐ సలిగంటి నరేష్ కి పిర్యాదు చేయడం జరిగింది. పిటిషన్ ఇచ్చిన అనంతరం హుజుర్నగర్ నియోజకవర్గ బి అర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడు. ముఖ్య మంత్రికి పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెర లేపుతున్నాడు. రేవంత్ రెడ్డి వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందనీ వీపు చింతపండు చేస్తా బుల్డోజర్లు ఎక్కించి తొక్కుతా అని మా నేతలు కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడనీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రేవంత్ రెడ్డి బండబూతులు పెరుగుతున్నాయి, తప్ప తగ్గడం లేదు అని, తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలి. చిన్న పోస్టు పెడితేనే మా సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదుచేస్తున్నరు అని తొక్కుతా చంపుతా అంటూ సీఎం స్థాయిలో బజారు భాష మాట్లాడం వల్ల కింది స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను హింస చేయడానికి ప్రేరేపిస్తున్నారు. హోమ్ మంత్రిగా ఉంటూ పోలీసులకు రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ వి నియోజకవర్గ ఇంచార్జి పల్లెపంగ నాగరాజు, గరిడేపల్లి బి అర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి రాం సైదులు, మధు, నందిపాటి నరహరి, బుడిగే సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 29 న బహిరంగ సభ



ఖమ్మం /అక్షిత బ్యూరో :

జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై ఈనెల 29వ తారీకు మంగళవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగే బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఖమ్మం మున్సిపల్ నగర మేయర్ పోనుకొల్లు నీరజ ని జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ ఇంద్రానగర్ శాఖ అధ్యక్షురాలు హుస్నేన్ బి ఖిల్లా శాఖ క్యాంపెయిన్ కన్వీనర్ హాజీర సదఫ్ తో కూడిన మహిళా బృందం ఆహ్వానించారు. దానికి మేయర్ తప్పనిసరిగా వస్తానని అన్నారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం క్యాంపెయిన్ నెల రోజులు నిర్వహించిన కార్యక్రమాలను మేయర్ కి వివరించడం జరిగింది. ఈ సభకు అతిథులుగా జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర మహిళా నాయకులు అయినా ఇస్రత్ బాను ( స్టేట్ సెక్రటరీ జమాతే ఇస్లామీ హింద్ మహిళా విబాగం తెలంగాణా) బుష్రా రెహమాన్ ( స్టేట్ డైరెక్టర్ సి. ఐ. ఓ జమాతే ఇస్లామీ హింద్ మహిళా విబాగం తెలంగాణా) గజాల అర్షద్ ( స్టేట్ పి. అర్ సెక్రటరీ జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణా) ఫాతిమా జోహారా (డిప్యూటీ మేయర్ ) పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ బహిరంగ సభకు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# భువన్ అప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచండి: బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, అక్షిత బ్యూరో:

భువన్ అప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ బుధవారం డిప్యూటీ కమిషనర్ లతో భువన్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదు తీరు ను ఆన్లైన్ ద్వారా పరిశీలించిన కమిషనర్ అనంతరం మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ)ప్రతిరోజు 150 దరఖాస్తులు భువన్ ఆప్ ద్వారా నమోదు చేసేలా చూడాలని, ప్రస్తుతం సుమారు 40 వేల దరఖాస్తులు నమోదు లక్ష్యం గా ఉన్నాయని నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా డిప్యూటీ కమిషనర్లు నిత్యం పర్యవేక్షించి వేగం గా చర్యలు చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టిపిఎస్ లు, వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటీ మేనేజర్ పాల్గొన్నారు



# ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

## -ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో ఇచ్చినటువంటి తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఏబిసిడిల వర్గీకరణ కోసం మా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలమే అని నిండు అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది. కానీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ప్రస్తుతం ఈ మధ్యకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్ అన్ని శాఖలలో ప్రకటిస్తూ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు. అయ్యా రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలు. చేయకుండా ఉద్యోగ నోటిఫికేషన్ కానీ విద్యా శాఖలో విద్యార్థుల నోటిఫికేషన్ కానీ ఏ నోటిఫికేషన్ ఇవ్వవద్దని ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే నెల మూడో తారీకు నాడు రాష్ట్రస్థాయి సమావేశం. హైదరాబాదులో జరగనున్నది. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల సదస్సులకు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ హాజరవుతారని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ ముదిగొండ మండల నాయకులు కుర్రి నరసింహ మాదిగ జిల్లా నాయకులు ఆదం భద్రయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు దేవరపల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం చల్లపల్లి గార్డెన్స్ లో జరిగిన చల్లపల్లి రాధమ్మ దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# అత్యవసర సమయంలో ప్రాణదాతలు కండి..సన్ ప్రీత్ సింగ్, ఎస్పి

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహిస్తున్న సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 25 వ తేదీ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని,కార్యక్రమంలోఆరోగ్య వంతమైన యువత, ప్రజలు పాల్గొని శ్వచందంగా రక్తదానం చేయాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కోరారు.మీరు చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుంది అని ఎస్పి అన్నారు. రక్తదానం చేసే వారు శుక్రవారం రోజున ఉదయం పుష్టికరమైన




ఆహారం తీసుకుని 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం కు రావాలని ఎస్పి తెలిపారు.

# కష్టపడితే సక్సెస్ తథ్యం

## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళ అభ్యర్థుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా వ్యాపారమనేది నమ్మకం, నాణ్యత , సమయంపై ఆధారపడి ఉంటుందని, వ్యాపార రంగంలో రాణించేందుకు పోటీ ని ఎదుర్కోవాలని, అలాగే నష్ట భయం ఉంటుందని, పెట్టుబడి పెట్టడం ఒకటే మార్గం కాదని, పెట్టుబడితో పాటు, కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన అభ్యర్థులు లక్ష్యం పెద్దగా ఏర్పాటు చేసుకోవాలని, అలాగే వ్యాపారంలో వ్యాపారం ప్రారంభించిన వెంటనే ఎక్కువ లాభాలు రావాలని ఆశపడకుండా, దశలవారీగా అంచెలంచెలు గా పైకి ఎదగాలని, అవకాశాల కోసం వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన టైలరింగ్ ఎంబ్రాయిడరీ లలో శిక్షణ పొందిన 88 మంది




మహిళ అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఈ. రఘుపతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటివరకు సుమారు 5000 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల టైలరింగ్ ఎంబ్రాయిడరీ లో 88 మంది మహిళఅభ్యర్థులలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ విడత శిక్షణలో భాగంగా పురుష అభ్యర్థులకు సీసీటీవీలో 13 రోజుల శిక్షణ , ఏసీ మరమ్మతులపై 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ శిక్షణ కేంద్రంలో సొంతంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి హై స్కూల్లో బాలికల ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్

**.కమలాపూర్ అక్షిత న్యూస్**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎం జె పి బాలికల హై స్కూల్ లో ఆటల పోటీ లను గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ ప్రవీణ జ్యోతి ప్రజ్వలన చేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా లో ఎం జె పి స్కూల్స్ మొత్తం 43 ఉండగా అందులో బాలికల స్కూల్స్ 21, మిగతా 22 బాలుర స్కూల్స్ ఉన్నాయని అన్నారు.విద్యతోపాటు మన ప్రభుత్వం బాల బాలికలకు ఆటల పోటీలను నిర్వహించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం పటిష్టమైన కార్యాచరణ రూపొందించిందని పేర్కొన్నారు. మన కమలాపూర్ ఎం జె పి బాలికల హైస్కూల్ లో ఆటల పోటీలను నిర్వహించడం ఆనందం గా ఉందన్నారు . 22వ తేదీ నుండి తేదీ 26 వరకు నిర్వహిస్తారని అన్నారు. ఈ ఆటల పోటీల్లో అండర్ 14 అండర్ 17 అండర్ 19 వయసుగల బాలికలు ఆటల్లో పాల్గొంటారని దాదాపు ఇక్కడికి 18 బీసీ సంక్షేమ బాలికల హై స్కూల్స్ నుండి కబడ్డీ, కోకో ,వాలీబాల్, ఆటల పోటీల్లో పాల్గొనడానికి బాలికలు వచ్చారని అన్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు కూడా అవసరమని ఆటల వల్ల శరీర దారుఢ్యం పెంపొందడంతోపాటు , మానసిక స్థిరత్వం, ఆరోగ్యం, పట్టుదల , క్రమశిక్షణ కలబడుతుందని అన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని ఆటల్లో మంచి ప్రావీణ్యం సాధించే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి రాష్ట్రానికి మన జిల్లాకి పేరు తేవాలన్నారు . విద్యాలయాల్లో స్పోర్ట్స్ కోటాలో చదవాలని అలాగే ఉద్యోగాలు కూడా స్పోర్ట్స్ కోటాలో సంపాదించాలని ఆమె విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాఘవరెడ్డి, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, మండల అభివృద్ధి అధికారి గుండె, బాబు, ఇతర హై స్కూల్ ప్రిన్సిపాల్, మరియు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

